ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతురుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్ వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

- ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ జారీ చేయలేదు
- ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం
- ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడించారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బైక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్ లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్ కి చేయిస్తున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ గూండాల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా



ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**డెస&్క, నేటిధాత్రి :**
కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ గూండాలు బీఆర్ఎస్ నాయకులపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం చిన్న కారుపాములకు చెందిన బీఆర్ఎస్ నాయకులు వేమిరెడ్డి జగదీష్ రెడ్డిపై కర్రలతో పాశవికంగా దాడి చేయడంపై ఆయన స్పందించారు. దీనిపై బాధితునితో కలిసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు రక్షణ లేదని విమర్శించారు. కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అరాచకాలకు అడ్డు, అదుపు లేకుండా పోతున్నాయని మండిపడ్డారు. నిందితులను పోలీసులు తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు ఎవరు భయపడొద్దన్న ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## బీఆర్ఎస్ అభివృద్ధి చేసి చూపింది

- దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ విఫలం
- బిజెపివి మాటలే తప్ప చేతల్లో శూన్యం
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

**వనపర్తి,నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు కాలయాపన చేస్తోందిన అన్నారు. పంటలు ఎండిపోతున్నా..మంచినీళ్లు దక్కక గొంతులు ఎండుతున్న పట్టింపు లేదన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు ఇవాళ్ల అధికారం చేపట్టి, విమర్శలు చేస్తూ.. తిరుగుతున్నారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సభలు పెట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే దమ్ముంటే కేంద్రంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బిజెపి నేతలు లెక్కలు చెప్పాలన్నారు. గుజరాత్ ఏర్పడి 63 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందించామని, అయితే దానిని కొనసాగించలేక కాంగ్రెస్ చతికిల పడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. అంతేగాని చేసిన పనులను తక్కువగా చేసి విమర్శలు చేస్తే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

## రేవంత్‌కు పాలన చేతగావడం లేదు

- అవగాహన లేకపోవడంతో నష్టం
- ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## రాగల ఐదురోజులు వడగాలులు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.
శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.
అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయని చెప్పింది.

## అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ) పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్ష ఫలితాలను సర్వీసక కమిషన్ విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. రాతపరీక్షలో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగా జనరల్ ర్యాంకు జాబితాను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ మేరకు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలోనే వెల్లడించనున్నట్లు ఆయన తెలిపారు. తిరస్కరణకు గురైన లేదా అనర్హులైన అభ్యర్థుల వివరాలను జనరల్ ర్యాంకింగ్ జాబితాలో పొందుపరచలేదని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 833 అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, సెప్టెంబరు 12న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి సెప్టెంబరు 29 నుంచి అక్టోబరు 21 వరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ ఉద్యోగాల భర్తీకి 2023 అక్టోబరు 18, 19, 20 తేదీల్లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), టెక్నికల్ ఆఫీసర్ (టీవో), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో) ఉద్యోగాల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఇక మెకానికల్ విభాగానికి అక్టోబరు 26న పరీక్ష నిర్వహించారు. ఇకపోతే తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారమే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ పరీక్ష నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తేదీని టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిప్రకారం జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు కూడా వచ్చే నెలాఖరులోగా విడుదల చేయాలని కమిషన్ అధికారులు భావిస్తున్నారు.

## ఇంతకు బీఆర్ఎస్ రద్దు చేస్తారా

### హరీష్ సావాల్‌పై బల్మూరి ఎదురు ప్రశ్న

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల మరణాలకు కారణమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కొత్త డ్రామాలతో వస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గతంలో అనేక డ్రామాలకు ఆద్యుడు హరీష్ రావని అన్నారు. అలాంటి హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని విమర్శించారు. హరీష్ రావు అమరుల స్తూపాన్ని అపవిత్రం చేశారని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు. రుణమాఫీ అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని సవాలు విసిరితే... హరీష్‌రావు తన రాజీనామా తో కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు. రూ. 2లక్షల రుణమాఫీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు బల్మూరి వెంకట్. ఆగస్టు 15 లోపు ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేరుస్తామని చెప్పారు. తాను బాధ్యత తీసుకొని హరీష్ రావు రాజీనామాను ఆమోదించేలా చూస్తానన్నారు బల్మూరి వెంకట్.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బోయినపల్లి వినోద్ కుమార్

**కరీంనగర్, నేటిధాత్రి :**
ఎన్నికల ప్రచారంలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్( వినూత్న ప్రచారంతో దూసుకెళుతున్నారు. పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లు తిరుగుతూ, అందరిని కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. చేసిన అభివృద్ధి పనులు, చేయబోయే కార్యక్రమాలు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు.
ఊరువాడ, చేను, చెలక అనే తేడా లేకుండా అన్ని చోట్లకు వెళ్తూ అందరితో మమేకమవుతూ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తాజాగా శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. వాకర్లతో మాట్లాడి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యడు చల్లా హరిశంకర్, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, ఐలేందర్ యాదవ్ నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం, రవి నాయక్, కెమసారం తిరుపతి, జీఎస్ ఆనంద్,గూడెల్లి రాజకుమార్, అంజి యాదవ్ పాల్గొన్నారు.

# జెఈఈ ఉత్తమ విద్యార్థినికి ఐక్యవేదిక సన్మానం



**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వార్డులో సుదర్శన్ రెడ్డి, వనజ కూతు రు తేజకు రాష్ట్రవ్యాప్త జె ఈ ఈ పరీక్షల్లో 99.4% మార్కులు సాధించి ఐక్యవేదిక 30 వ వార్డు సభ్యుల తరపున ఘన%శీ% గా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తో పాటు 30 వార్డు సభ్యులు విజేత రాములు, శ్రీనివాసులు, విష్ణు, రామ్ దేవ రెడ్డి , బిక్షపతి, శివకుమార్, నరేష్, కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యుపాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు



**ఆదిలాబాద్, నేటిధాత్రి :**
ఎంపీ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తూన్నారు. ఆదిలాబాద్ లోని రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఎస్పీ గౌష్ అలం నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రైల్‌తో పాటు రైల్వే స్టేషన్ లోని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి, వారి బ్యాగులను తనిఖీలు చేశారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లతో సైతం తనిఖీలు నిర్వహించారు. డిఎస్పి జీవన్ రెడ్డి తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేకమైన నేరాలపై ఉక్కుపాదం



**రామగుండం,నేటిధాత్రి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతూ నేరాల నియంత్రణకై పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు సిపి ఎం శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. పిడి యాక్ట్ అమలుకు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడే కొంతమంది వ్యక్తుల జాబితా సిద్ధం చేశామన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడేవారు వారి నేర ప్రవృత్తి మార్చుకోవాలని హెచ్చరించారు.

# ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆల



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం లోని కాటవరం గ్రామంలో శివాలయం పునర్నిర్మాణం ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమంలో ముఖ్య అధితిగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించరు. భూత్పూర్ మండలం తాటికొండ గ్రామంలో మహేష్ హేమలత వివాహనికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించరు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాల్లో విస్తృతంగా పోలీసుల తనిఖీలు



**పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలీ సులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో ఎన్నికల లొ ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరిక ట్టేందుకు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వ ర్యంలో పోలీసులు గురు వారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. మండలంలోని మచ్చుపేట గ్రామ ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను ఆపి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరూ కూడా రూ. 50వేల రూపాయల నగదును మించి తీసుకెళ్ల రాదని, ఒకవేళ తీసుకెళ్తూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడితే ఎన్నికల అధికారు లకు అప్పగించడం జరుగుతుందని సరైన ఆధారాలు చూపిస్తే ఆ నగదును తిరిగి అప్పగి స్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**వనపర్తి, నేటిధాత్రి :**
ఏబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, జడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డిలా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌర్రెల కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందూరి చంద్రయ్య తాడిపత్రి మాజీ సర్పంచ్ లోకా రెడ్డి బిపార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో స్థానికుల సలహా , సూచనల, కోరిక మేరకు పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం వనపర్తి నంది హిల్స్‌ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోపాల్పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జిల్లా గౌర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షులు కందూరు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లోకా రెడ్డితో పాటు మరో 50 మంది బీ ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఎలాంటి గౌరవం దక్కలేదని కేవలం ప్రజా ప్రతినిధులుగా ఉన్నామే తప్ప పాలన మాత్రం మా చేతులలో లేకుండా ఉండేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు పేర్కొన్నారుబిలికార్యక్రమంలో గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ పరీక్షకు ఎన్నికల గండం

## షెడ్యూల్ మార్పుకు ఛాన్స్‌ఉందా?



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో టీచర్ ఎలిజి బిలిటీ టెస్ట్ (టెట్ 2024) ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన తేదీలు కూడా ఇప్పటికే విద్యాశాఖ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు జరగనున్నాయి.

ఈసారి ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ పేర్కొంది. ఇక జూన్ 12న టెట్ 2024 ఫలితాలు కూడా ప్రకటి స్తామని షెడ్యూల్‌లో పేర్కొంది. దీంతో నిరుద్యోగులు టెట్ ప్రిపరేషన్‌లో మునిగి పోయారు. అయితే సార్వత్రిక ఎన్నికల గండం గడిచినా. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రభావం టెట్ పరీక్షపై పడుతుందేమోనని పలువురు నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ గురువారం (ఏప్రిల్ 25) విడుదలైంది. మే 27న ఉప ఎన్నిక పోలిం గ్ జరగనున్నట్లు షెడ్యూల్ పేర్కొంది. ఈ క్రమంలో మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని ఇప్పటికే విద్యాశాఖ అధికారులు ప్రకటించడంతో అసలు ఆయా తేదీల్లో పరీక్షలు ఇంటాయో.. లేదోనని అభ్యర్థులు గందరగోళంలో పడ్డారు. మే 27న పోలింగ్ కాబట్టి ఆ రోజు ఆయా జిల్లాల్లో సాధా రణ సెలవుగా ప్రకటిస్తారు. టెట్ పరీక్షకు హాజరయ్యే వారంతా పట్టభద్రులు కావడంతో వీరంతా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే టెట్ పరీక్ష ల నిర్వహణ సాధ్యా సాధ్యా లపై పాఠశాల విద్యాశాఖ తర్జనభర్జనలు పడుతుంది. తెలంగాణ టెట్ పరీక్షలు మే 20 నుంచి జూన్ 3 వరకు నిర్వహిస్తామని చెప్పిన ప్పటికీ ఏ తేదీన ఏ పేపర్‌కు పరీక్ష నిర్వహిస్తామనే విష యం మాత్రం ఇప్పటివరకు విద్యాశాఖ వెల్లడించలేదు.

అయితే ఉప ఎన్నికల నేపథ్యంలో పేపర్ల వారీగా పరీక్షల నిర్వహణ తేదీల షెడ్యూల్‌ను విడుదల చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. ఆ ప్రకారంగా పోలింగ్ రోజున పరీక్షలు జరపకుండా మిగతా రోజు ల్లో యథావిధిగా జరిగేలా షెడ్యూల్ రూపొం దించే అవకాశం ఉన్నట్లు సమా చారం. ఇందుకు సంబం ధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని1వ కేంద్రంలో సంధ్యారాణి అంగన్వాడీ టీచర్ ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో డిప్యూటీ ఎమ్మార్వో హాజరైనారు ఈ కార్యక్రమం ఉద్దేశించి సూపర్వైజర్ జయప్రద మాట్లాడుతూ మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరూ జూన్ 2023 నుండి ఏప్రిల్ 24 వరకు పది నెలల కాలంలో పిల్లలు ఆరు అంశాల ద్వారా నేర్చుకున్న కార్యక్రమాలపై పిల్లలకు స్టార్ గుర్తులు ఇస్తూ తల్లులందరికీ పిల్లలు ఎందులో మూడు స్టార్ గుర్తులు వస్తే అన్ని రంగాలలో ఫస్ట్ ర్యాంక్ లో ఉన్నట్లు రెండు స్టార్ గుర్తులు వస్తే కొంత వరకు ఇంకా టీచర్ ఇంట్లో తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఒక్క స్టార్ గుర్తు వస్తే పిల్ల లు అనారోగ్యపరంగా వెనుకడుగులో ఉన్నారని తల్లిదండ్రులు అన్ని విషయాల్లో ఎక్కువ శ్రద్ధ చూపించాలని సూచించినారు ముఖ్యంగా మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు ప్రైవేట్ స్కూల్లో వేయకుండా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసినట్లయితే పిల్లలు ఆరోగ్యపరంగా ఎదుగుతూ అన్ని రంగాలలో నేటి బాలలే రేపటి పౌరులుగా మంచి క్రమశిక్షణతో ఉంటారని అందుకు ఈ సంవత్సరము కలెక్టర్ గారు సొంత భవనాలు కలిగిన కేంద్రాలకు చాలా ఆట వస్తువులు టీవీ ఇవ్వడం కల్తీ లేని ఆకుకూరలు కూరగాయలు పండించాలని పోషనవాటిక ఏర్పాటుచేసి అందులో పండిన ఆకుకూరలను కూరగాయలను వంటలో ఉపయోగించుతు పిల్లలలో వైసులవారిగా ఎదగాలిసిన బరువు ఎత్తు లో మార్పులు తీసుకు రావడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో పిల్లల అభివృద్ధి పరిశీలన పత్రాలను ఎమ్మార్వో చేతుల మీదుగా తల్లులకు ఇప్పించడం అయినది ఈ కార్యక్రమంలో సంధ్యారాణి సుజాత తల్లులు హాజరైనారు.

# బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

## - ఎమ్మెల్యే మురళి నాయక్



**డెస్క్, నేటిధాత్రి :**
మహబూబాబాద్ నియోజకవర్గం గూడూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్. బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం

## కూన సత్యంగౌడ్



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
హైదర్నగర్ డివిజన్లోని హైదర్ నగర్ గ్రామము,నందమూరి నగర్ ప్రశాంత్ నగర్,మిత్రాహిల్స్ తదితర బస్తీలు కాలనీలలో శుక్రవారం ఉదయం గడపగడపకు వెళ్తూ ఆయా ఓటర్ల ను కలిసి ఎంపిగా నిలబడిన రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యంగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి కిరాణా కొట్టు,ఆటో,రిక్షా,ప్రయాణికులు కూరగాయల వ్యాపా రస్తులు ఎంతోమంది ఓటర్లను కలుస్తూ వారిని తమ అభ్యర్థి 10 సంవత్సరాలు ఎంపీగా అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టిన అనుభవం ఉందని తెలిపారు. మంచి వ్యక్తిని ఎన్నుకొని భవిష్యత్తులో తమ కావాల్సిన అభివృద్ధి పనులను చేసుకునేందుకు మరింత సుగుమం చేసుకోవాల్సిన అవసరం మన చేతిలోనే ఆయుధమైన ఓటును కరెక్ట్ పర్సన్కు వేసి మమ్మల్ని పనులు చేయకపోతే నిలదీయాలని కూన సత్యంగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,వెంకటేష్యాదవ్,సాంబశివరావు,మారుతికుమార్,మణిక్యం,సాదాకృష్ణ మహిళలు,ప్రజలు,యువకులు తదిత రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలో కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు జేబీ శౌరి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో అధికారం పార్టీలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని గోడు వెళ్లబోతున్నారు..ఆనాడు బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అనేక రకాల ఉద్యమాలు కార్యక్రమాలు చేసి నేడు అధికార పార్టీలో గుర్తింపు నోచుకోక సొంత పార్టీలోనే చులకన భావం ఎక్కువైపోయిందని నిరుత్సాహ చెందారు. ఈ సందర్భంగా కార్యకర్తల్లో ముఖ్య కంఠంతో పెత్తనం ఎక్కువైనప్పుడు ప్రతగించడం తప్పదని త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తీసుకునే నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉన్నామని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తడం జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్ఈ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు గద్దం రాజశేఖర్, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మడి శ్రీనివాస్. మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలలకు కనీస సౌకర్యాలు కల్పించాలి



## ఏఐకేఎంఎస్

**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
ఉపాధిహామీ కూలీలలకు కనీససౌకర్యాలు కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) గుండాల మండల కార్యదర్శి బచ్చల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుండాల మండలం చెట్టుపల్లి గ్రామపంచాయతీలోని ఉపాధిహామీ కూలీలతో పని ప్రదేశంలో ఏర్పాటుచేసిన గ్రూప్ మీటింగ్లో వారు పాల్గొని మాట్లాడారు. టెంటు,మంచినీళ్లు, మెడికల్ సదుపాయం కల్పించాలని, పలుగులు, పారలు,తట్టలు ఇవ్వాలని, అలవెన్సను పునరుద్ధరించాలని, రోజుకు750 రూపాయల కూలీ చెల్లించాలని,200 రోజులు పని కల్పించాలని, ఎన్ఎంఎంఎస్ ల నుండి ఏపీఓల వరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మల్యాల మల్లేష్,పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి ఈర్ప రాజేష్ తప్పెట్ల రాములు, శీలం యాదయ్య,కస్నబోయిన లింగయ్య, గుమ్మడేల్లి వెంకన్న,ఈర్ప రాజేంద్రప్రసాద్,కల్తీ మల్లయ్య,డిల్లి రాంబాబు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా సమ్మేళనం

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేది బీజేపీ పార్టీ మాత్రమే : కొండేటి శ్రీధర్



**కరీంనగర్, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన సమ్మేళనాలలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా సమ్మేళనం మనుకొండూర్‌లోని కే.ఎస్ కన్వెన్షన్‌లో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్, జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి కుమార్, మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ముఖ్య అతిధులుగా హాజరైన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దళితులను పట్టించుకోదు అని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అదే పనిగా ప్రచారం చేస్తున్నారని అది పూర్తి తప్పు అని,నేను దళితున్ని నేను పార్టీలో చేరగానే పార్టీ నన్ను అక్కున చేర్చుకుని ఎంతో విశిష్ట బాధ్యతగా ఒక జిల్లా అధ్యక్షునిగా నియమించిందని,తరువాత అసెంబ్లీ టికెట్ ఇచ్చిందని,అలాగే రాష్ట్ర ఎస్సీ మోర్చాకు అధ్యక్షున్ని చేసిందని గుర్తు చేశారు,కరోనా సమయంలో ఉద్యోగాలు కోల్పోయిన ఎంతో మంది దళిత యువకులకు వారు స్వశక్తితో,స్వభిమానంతో ఎదగడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం యువకులకు వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం నరేంద్రమోదీ అయితే ఎలా అహర్నిశలు శ్రమిస్తున్నారో ఇక్కడ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసేది ఒక బండి సంజయ్ మాత్రమే అని,అందు కోసం దళితులందరం ఏకమై బండి సంజయ్‌ని గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మనందరి అభివృద్ధి వారు చూసుకుంటారని,అందుకోసం ప్రతి బూత్ లో 350 పైచిలుకు ఓట్లు వేయించే విధంగా మనం కృషి చేయాలని కోరారు..


ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, రాష్ట్ర ఎస్సీ మోర్చా పూర్వ అధ్యక్షులు కొప్పు బాషా, ఎస్సీ మోర్చా రాష్ట్రాఅధ్యక్షులు కాశీపేట శివాజీ, జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు, నాయకులు జాడి బాల్ రెడ్డి. తదితర నాయకులు పాల్గొన్నారు.

# పది మంది జూదరులపై కేసు నమోదు



**డెస్క్, నేటిధాత్రి:**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని జైత్పూర్, బోర్ద గ్రామ శివారులో గురువారం సాయంత్రం జూద స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. జూదం ఆడుతున్న పది మందిని పట్టుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఘటనా స్థలంలో రూ. 3, 530 లభిం చినట్లు పేర్కొన్నారు. నగదును స్వాధీనం చేసుకు ని పది మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి



**ఆసిఫాబాద్ జిల్లా , నేటిధాత్రి :**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం చోటు చేసుకుంది. రెండు బైకులు ఢీకొని ముగ్గురు వ్యక్తులు దుర్మర ణం చెందారు. ఈ విషాదకర సంఘటన బెజ్జూరు మండలం పోతే పల్లి వద్ద చోటు చేసుకుంది. గుర్తించిన స్థానికులు పోలీ సులకు సమాచారమి చ్చారు. సంఘటన స్థలానికి చేరు కున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతులు మహేష్, వెంగల్‌రావు, నర్సింహగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలిం చారు. ఒకేసారి ముగ్గురు వ్యక్తులు మరణించడంతో తల్లిదండ్రు ల రోదనలు మిన్నంటాయి. కాగా, వేగంగా బైకులు నడపడం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తున్నది.

# కట్టుకున్న భర్తను హత్య చేసిన భార్య




**నిజామాబాద్ జిల్లా, నేటిధాత్రి:**
కుటుంబ కలహాల కారణంతో కట్టుకున్న భర్తను భార్య హత్య చేసిన ఘటన నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. నిజామా బాద్ జిల్లా మోపాల్ మండ లం కులాస్ పూర్ గ్రామానికి చెందిన సాయి రెడ్డిని (55) భార్య రాధా ఈరోజు హత్య చేసింది. నిద్రలో ఉన్న సాయిరెడ్డిని దిండుతో ఊపి రాడకుండా చేసి హత్య చేసినట్లు తెలిసింది. గత కొంతకాలంగా భార్యా భర్తల మధ్య కలహాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోని భర్త వేధింపు ల నుంచి భరించలేకనే ఈ హత్యకు పాల్పడినట్టు మృతుని భార్య రాధా తెలిపినట్లు సమాచారం. సంఘటన స్థలాన్ని నిజా మాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, మోపాల్ ఎస్సై గంగాధర్ లు పరిశీలిం చారు. సాయి రెడ్డి మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

# సమగ్ర పంటలబీమా ఎక్కడ!

## రైతులను సకాలంలో ఆదుకోవడంలో విఫలం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
ఎన్నికల వేళ రైతులపై అందరూ జాలి చూపిస్తున్నవారే. వారికి రుణమాఫీ చేస్తామని కొందరు, గతంలో మేం చేసిన కార్యక్రమాలు అమలు కావడం లేదని మరికొందరు, మద్దతు ధరలు చెల్లిస్తామని ఇంకొందరు ఇలా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. 75 ఏళ్ల ఎన్నికల భారతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఇది సర్వసాధారణంగా మారింది. విపత్తు సాయం కింద కొంత నిధిని కేంద్ర,రాష్ట్రాలు కలిపి పటిష్ఠ యంత్రాంగాన్ని, నిధిని ఏర్పాటు చేస్తే బాగుండేది. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి విపత్తు కలిగినా ఆదుకునేలా ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. ప్రత్యేక నిధులు ఉండాలి. ఈ నిధులను తక్షణం రైతులకు అందించేలా చూడాలి. అలాగే సమగ్ర పంటల బీమా అన్నది దేశానికంతటికీ ఒకేలా ఉండేలా చొరవ తీసుకోవాలి. బీమా కంపెనీలు తక్షణం నష్టం అంచనావేసి పంట నష్టాన్ని అందించాల చూడాలి. రైతుల సంక్షేమం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. కార్యాచరణ సిద్ధం చేయాలి.
దేశంలో ఉన్న ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి సమగ్ర పంటలబీమా పథకం రచించాలి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలతో ప్రమేయం లేకుండా సాయం అందేలా ఉండాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు. ఇటీవల పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో అన్నదాతల నెత్తిన పిడుగుపడింది. పెట్టిన పెట్టుబడులు వర్షార్పణం అయ్యాయి. పంటలు వస్తే అప్పులు తీర్చి..మళ్లీ కొత్త పంటలు వేద్దామన్న ఆలోచనతో సాగుతున్న తరుణంలో గాలివాన దొంగదెబ్బతీసింది. కొన్నిచోట్ల అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. మరికొన్ని చోట్ల కరువు వెక్కిరించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చేతికొచ్చిన పంటలు నాశనం అయ్యాయని ఆందోళనలకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట.. చేతికొచ్చే సమయంలో నేలపాలవుతుండంపైఅన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం పెద్ద మనసు చేసుకోవాలి. ఉదారంగా సాయం ప్రకటించాలి. నష్టాల అంచనాలతో కాలక్షేపం చేయకుండా... కాలయాపన జరక్కుండా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపాలి. జిల్లాల వారీగా పంటనష్టాలను తక్షణం లెక్కలు వేయాలి. గ్రామాల వారీగా పంట నష్టాలను గుర్తించాలి. రైతులకు భరోసా ఇవ్వాలి. అధైర్య పడకుండా చూడాలి. సమీక్షలతో కాకుండా చేయూతతో వారిని అక్కున చేర్చుకోవాలి. కానీ ఎన్నికల కాలం కావడంతో వారి దిక్కు చూసిన వారు తక్కువే. ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే వస్తున్నాయి.. కళ్ల ముందే ధాన్యం మాయమైతే ఏమీ చేయలేని నిస్సహాయుడిగా నిలిచిపోయాడు. నోటికాడికి వచ్చిన పంట... చేతికి రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న, వరి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వివిధ జిల్లాల్లో కురిసిన అకాల వర్షం అన్నదాతను ఆగం జేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామనే ఆశతో ఎదురు చూసిన అన్నదాతను కోలుకోలేని దెబ్బతీశాయి. కేంద్రం కూడా ఉదారంగా సాయం అందించాలి. అవసరమైతే నష్టపోయిన రైతుల జాబితా తెప్పించుకుని నేరుగా వారికి పంటనష్ట పరిహారం చెల్లించాలి. ఇందు కోసం ఎంత ఖర్చయినా వెనకడకుండా.. అవసరమైతే రైతులకు ఉన్న బ్యాంక్ రుణాలను కూడా మాఫీ చేయాలి. దీనిపై రాష్ట్రాలు, కేంద్రం కలసి తక్షణం ఆదుకునే ప్రయత్నాలు చేయాలి.

# ఎన్నికల వేళ రిజర్వేషన్ల రచ్చ !

**డెస్క్, నేటిధాత్రి :**
బీజేపీ 400 సీట్లు లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. మళ్లీ తమదే అధికారమని చెబుతోంది. ఖచ్చితంగా 400 సీట్లతో మోడీ మూడోసారి అధికారం చేపడతారని అమిత్ షా మొదలు అంతా గట్టిగా చెబుతున్నారు. ఇంతగట్టిగా ఎలా చెబుతారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇవిఎంల ట్యాంపరింగ్ జరక్కుంటే మోడీ అధికారంలోకి రావడం కల్ల అని కాంగ్రెస్ నేత ప్రియాంకా వాద్రా అన్నారు. ఇవిఎంల ట్యాంపరింగ్‌లపై వారికి నమ్మకం ఉంది కనుకనే 400 గురించి గట్టిగా మాట్లాడుతున్నారని ప్రియాంక పలు సందర్భాల్లో ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో 400 సీట్లతో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పోతాయని కాంగ్రెస్ ఆరోపణలకు దిగింది. ఇప్పుడీ అంశం బాగా చర్చ జరుగుతోంది. బిజెపి అధికారంలోకి వస్తే నిజంగానే రిజర్వేషన్లు పోతాయా అన్నది దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఢిల్లీ నుంచి గల్లీ దాకా.. రిజర్వేషన్ల రద్దుపై విపరీతమైన చర్చకు కాంగ్రెస్ కారణమయ్యింది. దీనికి విరుగుడుగా బిజెపి కూడా ఎదురుదాడికి దిగింది. రిజర్వేషన్లకు రిజర్వేషన్లతోనే సమాధానం చెప్పాలని చూస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో సైతంఈ అంశం.. ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణమవుతోంది. బీసీలకు తగ్గించి.. మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ ఇటీవల ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్ మొదలు.. తాజాగా అమిత్ షా వరకు బీజేపీ అగ్రనేతలు చేసిన వ్యాఖ్యలు దుమారానికి కారణమవుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలను ప్రయోగశాలగా చేసుకుందన్న బీజేపీనేతల వ్యాఖ్యలు మరింత అగ్గిరాజేసింది. వరుసగా బీజేపీ కీలకనేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. ఏపీలో ఎన్డీఏ కూటమికి ఇబ్బందికరంగా మారినట్టు తెలుస్తోంది. తాజాగా, ఏపీ ఎన్నికల ప్రచారసభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీంతో, తాము ఆల్‌టైమ్ సెక్యులర్ అని చెప్పుకొంటున్న వైసీపీ..ఈ అంశంలో కూటమిని టార్గెట్‌చేస్తోంది.
ఈ అంశంలో.. మోదీ టార్గెట్‌గా విమర్శలు ఎక్కుపెడుతోన్న కాంగ్రెస్.. బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని చెబుతోంది. మోదీది పదేండ్ల మోసం వందేళ్ల విధ్వంసం అంటూ.. బీజేపీ నయవంచన పేరిట హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్ విడుదల చేసింది. రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. అదే బీజేపీ విధానమనీ..దానికోసమే 400 సీట్లు కావాలని అంటోందనీ ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని రేవంత్ రెడ్డి అన్నారు. పరిస్థితి చూస్తుంటే మైనార్టీ రిజర్వేషన్ల అంశం.. ఎన్నికల ఎజెండాగా మారుతున్నట్టు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది..




2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది..అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా,రద్దు కావాలా అనే దానికి..ఈ ఎన్నికలు రెఫరెండం..అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి హెచ్చరిక చేశారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ఈ రిజర్వేషన్ల అంశం చిచ్చు రేపేలా ఉంది.
ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. జన్‌ధన్ ఖాతాల్లో నల్లధనం పడలేదని, కొందరు కార్పోరేట్లకు తలొగ్గి మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ రాహుల్ మొదలుకుని అంతా గట్టిగానే ఎదురుదాడి చేస్తున్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు..హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ విమర్శలకు పదును పెట్టారు. ఇంతకాలం ఏకపక్షంగా అంతా మోడీదే హవా అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ఎదురుదాడి బాగా పనిచేస్తోంది. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇదే సమయంలో సంకల్ప్ పత్ర' పేరిట ప్రధాని మోడీ విడుదల చేసిన బిజెపి 2024- ఎన్నికల మేనిఫెస్టో మరో మోసపు పత్రం అని విమర్శలకు పదును చెప్పింది. రెండు తడవలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొడతామంటున్న పార్టీ అబద్ధపు ప్రచారంతో, వాగాడంబరంతో ఎన్నికల ప్రణాళిక రచించి ప్రజలను నమ్మమనడం బిజెపికే చెల్లిందన్న విమర్శలు ఏపందుకున్నాయి. ఈ పదేళ్లలో చేయలేనిది వచ్చే ఐదేళ్లలో చేస్తామంటే ఎలా నమ్ముతామని కాంగ్రెస్ కూటమి గట్టిగానే వాదిస్తోంది. మొత్తంగా ఎన్నికల సమరంలో రిజర్వేషన్ల చిచ్చు ఎవరి కొంప ముంచుతుందన్నది ఫలితాల తరవాత తేలనుంది.

# బీఆర్ఎస్ అభివృద్ధి చేసి చూపింది

- దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ విఫలం
- బీజేపీవి మాటలే తప్ప చేతల్లో శూన్యం
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

**వనపర్తి, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు కాలయాపన చేస్తోందిన అన్నారు. పంటలు ఎండిపోతున్నా..మంచినీళ్లు దక్కక గొంతులు ఎండుతున్న పట్టింపు లేదన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు ఇవాళ్ల అధికారం చేపట్టి, విమర్శలు చేస్తూ.. తిరుగుతున్నారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సభలు పెట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే దమ్ముంటే కేంద్రంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బిజెపి నేతలు లెక్కలు చెప్పాలన్నారు. గుజరాత్ ఏర్పడి 63 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందించామని, అయితే దానిని కొనసాగించలేక



కాంగ్రెస్ చతికిల పడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. అంతేగాని చేసిన పనులను తక్కువగా చేసి విమర్శలు చేస్తే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# ధర్మం గతితప్పితే ప్రమాదం !

## ( ఆధ్యాత్మికం చింతన)

**తిరుమల, నేటిధాత్రి :**
ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. సమాజాంలో ధర్మం గతి తప్పితే అరచాకం ప్రబలుతుంది. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.సత్పురుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్యను గెలిపించండి

- మతోన్మాద కార్పోరేట్ విధానాలు అనుసరిస్తున్న బిజెపిని ఓడించండి.
- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపు.

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భారత కమ్యూనిస్టు పార్టీ మారుస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్లో శాఖ కార్యదర్శిల విస్తృత సమావేశం జరిగింది. సమావేశానికి పార్టీ జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా, పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్యము అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని మోడీ అమలు చేయలేదు. లేని పేదలందరికీ 10 లక్షలు ఇచ్చి ఇంటి స్థల మిత్రమన్న మాట గాలిలో కలిసింది. జీరో అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు ఇస్తామని జీరో అకౌంట్ ఓపెన్ చేసి ఒక్క రూపాయి బిళ్ళ ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందు మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని ఒక్కరి కూడా ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యిండు. రైతు వ్యతిరేక 3 అగ్రి చట్టాలు తెచ్చి రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమించటం వలన ఆ తప్పనిసరి పరిస్థితులలో రద్దు చేసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి మోడీ సర్కార్ కి ఎదురయింది. అయినా ఇంకా



కనీసం మద్దతు ధర ప్రకటించినటువంటి పరిస్థితి ఉంది చట్టం కూడా చేయలేదు. ఉపాధి హామీ చట్టంలో రోజుకు 600 రూపాయలు సంవత్సరానికి ?200 రోజుల పనిగా అనిపిస్తామని నిధులు కేటాయించలేదు మున్సిపాలిటీ ఏరియాలలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయలేదు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసి పోడు భూములకు పట్టకుండా పోడు రైతులు అందరికీ అన్యాయం చేసిందు మోడీ సర్కారు. మోడీ పాలనలో దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద చిన్న పిల్లల మీద దాడులు హత్యలు, అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాల్ని మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మిక వర్గానికి వ్యతిరేకమైనటువంటి నిర్ణయాలు తీసుకున్నాడు. మోడీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి మనధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నాడు. లో భాగంగానే న్యూటన్ సిద్ధాంతాన్ని రద్దు చేసింది. చరిత్రను వక్రీకరించిండు. బీజేపీని ఓడించి మతోన్మాదాన్ని ఎండగట్టాలని చెప్పి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిజెపిని ఓడించండి. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి. కూటమి తరపున కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుదారి రమేష్,మేకల మహేందరూ, శేఖర్, శ్రీధరు,లక్ష్మక్క,రాజీని, గోవర్ధన్, కోసరి రమేష్,నరేష్, మహేశ్వరి, ఇతరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలకు విలువేది

- చెప్పిందొకటి..చేసేదొకటి
- హామీ పత్రాలను పట్టించుకోని పాలకులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
ఎన్నికల ముందు హామీల పత్రం విడుదల చేయడం..అంటే మేనిఫెస్టో ద్వారా ఆకర్శించడం..తరవాత దానిని పట్టించుకోక పోవడం చూస్తున్నాం. నిజంగానే మేనిఫెస్టో అమలు చేస్తే ప్రజల కష్టాలు తీరాలి. అలా కేంద్ర, రాష్ట్రాల్లో ఎక్కడా ఇలా జరగడం లేదు. ఏ పార్టీ కూడా తాము ప్రకటించిన హామీలను అమలు చేయడం లేదు. కొత్తగా అధికారంలోకి రావడం కోసం హామీలివ్వడం తరవాత మరచిపోవడం సర్వసాధారణంగా మారింది. ఇకపోతే దశాబ్దకాలం పాలించిన బిజెపి కూడా కొత్తగా హామీలివ్వడం గమనార్హం. ఎందుకంటే పాత హామీలనే పట్టించుకోలేదు. మేనిఫెస్టో విడుదల చేసే ముందు గత హామీల అమలుపై సమీక్ష ఉండటం అవసరం. ఏం చెప్పాం ఏం చేశాం అని ప్రజలకు స్పష్టం చేయాలి. చేయలేనివి ఎందుకు చేయలేకపోయామో ఎదురైన అటంకాలేమిటో వివరించడం పార్టీల బాధ్యత. కానీ బిజెపి ఆ కనీస ధర్మాన్ని కూడా పాటించలేదు. చెప్పటమే తప్ప చేసిందేమిటో వెల్లడించడానికి సిద్ధపడ లేదని బిజెపి ఇటీవల విడుదల చేసిన తాజా మేనిఫెస్టోను చూస్తే తెలుస్తుంది. మోడీ ప్రభుత్వ పచ్చి మోసాన్ని తెలపడానికి రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) హామీ ఒక్కటి సరిపోతుంది. తాము అధికారంలోకొస్తే స్వామినాథన్ సిఫారసుల మేరకు రైతులు పంట పండించడానికి చేసే మొత్తం వ్యయానికి యాభై శాతం కలిపి ధర నిర్ణయిస్తామన్నారు. పదేళ్లల్లో ఆ హామీ అమలుకు నోచుకోలేదు. అమలు చేయలేమంటూ సుప్రీం కోర్టుకు లిఖితపూర్వక అఫిడవిట్ ఇచ్చింది బిజెపి సర్కార్. రైతుల ఆదాయాలు పేదలు, రైతులు, యువత, మహిళలు.. అనే నాలుగు స్తంభాలపై తయారైందన్నారు మోడీ. దేశంలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు అత్యధికంగా ఉండగా, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల గుప్పెట్లోకి నెట్టడానికి మోడీ సర్కారు తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదిపాటు జరిగిన రైతు ఉద్యమాన్ని అణచివేసిన తీరు దేశం కళ్లారా చూసింది. చేసేది లేక మోడీ సర్కారు చట్టాలనూ ఉపసం హరించుకుంది.
ఆ సందర్భంగా జరిగిన చర్చల్లోనే ఎంఎస్‌పికి చట్ట బద్ధత అంశాన్ని సర్కారు అంగీకరించి కూడా ఎగనామం పెట్టింది. ఈ పదేళ్లల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. సాగు రంగం సంక్షోభంలోకి నెట్టబడ్డాక, వ్యవసాయ దేశమైన భారత్‌లో పేదరికం ఎలా తగ్గుతుందన్నది చ ఎప్పడం లేదు. ఉపాధి హామీకి నిధులు తగ్గించి, సాగులో భారీ యంత్రాలు, డ్రోన్ల వంటి వాటిని ప్రవేశపెట్టాక, కార్పొరేట్, కంపెనీ సేద్యాన్ని విస్తరింపజేశాక మోడీ పలికే రైతు అనే స్తంభానికి అర్థమే లేదు. పదేళ్లనాడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్న బిజెపి హామీ నెరవేరలేదు. ఆ అంశం ప్రస్తావన సైతం తాజా మేనిఫెస్టోలో కనిపించలేదు. స్టార్టప్‌లు, ఈజ్‌ఆఫ్ డూయింబ్ బిజినెస్, మేక్ ఇన్ ఇండియా, గ్లోబల్ మ్యాని ఫ్యాక్చర్ హబ్, డిజిటల్ ఇండియా,



ఇత్యాది డైలాగులు మాత్రం వల్లె వేశారు. మోడీ జమానాలో పేదల బతుకుల సంగతి చెప్పనవసరం లేదు. అధిక ధరలు వారి ఉసురు తీస్తున్నాయి. నారీశక్తి గుర్తించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. ముద్ర, డ్వాక్రా రుణాల వంటివి నామ్‌కేవాస్తే. మహిళలను లక్షాధికార్లు చేస్తామనడం దగా. పదేళ్లల్లో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. అంబానీ, అదానీ వంటి వారు బాగా లాభం పొందారు. ప్రపంచ కుబేరుల జాబితాలోకి ఇటువంటి వారు ఏటికేడు పెరుతున్నారు. ప్రజలేమో చితికిపోతున్నారు. ప్రైవేట్ చేతుల్లో బుల్లెట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇతర మౌలిక ప్రాజెక్టులు నయాఉదారవాద విధానాల్లో భాగం. వాటినే బిజెపి తన మేనిఫెస్టోలో పుణికిపుచ్చుకుంది. ఉచిత రేషన్, ఉయుష్మాన్ భారత్, మూడు కోట్ల ఇళు,, పెట్రోల్ ఛార్జీల తగ్గింపు వంటివి పైపూతలుగానే చూడాలి.. బిజెపి వల్లిస్తున్న 'వికసిత్ భారత్' నినాదం, నాడు వాజ్‌పేయి హయాంలో ఎత్తుకున్న 'ఇండియా వెలిగిపోతోంది'కి ఏమాత్రం తీసిపోదు. పదేళ్ళ అధికారంలో ఉన్నప్పుడు చెప్పిందేమిటి..చేసిందేమిటి అన్న వివేచన చేసి ఉండాల్సిందే. కానీ అలా జరగలేదు.

# రోజు రోజుకు ఉధృతం చేస్తున్న ఓటరు చైతన్య కార్యక్రమాలు




**హైదరాబాద్, నేటిధాత్రి :**
జిల్లాలో ఓటర్లను చైతన్య పరిచి ఓటింగ్ శాతం పెంచే దిశగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
అందులో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు అర్బన్ కమ్యూనిటీ విభాగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపట్టి ఓటర్లకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తున్నారు.ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ,ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలార్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తూ,ప్రతిజ్ఞ చేస్తూ, ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓటు ప్రాధాన్యత తెలియజేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓ టు వేయాలని,ఓటు ఫర్ ష్యూర్,నేను తప్పకుండా ఓ టు వేస్తాను అని ప్రతిజ్ఞ చేయిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఓటర్ జాబితాలో తమ పేరు చెక్ చేసుకోవాలని, ఏ పోలింగ్ బూత్ లో తమ ఓటు ఉందో తెలుసుకోవాలని, పోలింగ్ తేదీ మే,13 ను గుర్తుంచుకోవాలని, ఓటు తోనే మన భవిష్యత్తు ముడిపడి ఉందని, నచ్చిన నాయకున్ని ఓటు వేసి ఎన్నుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా డిపిఓలు, ఆర్ పి లు, సి ఓ లు, ఎస్ హెచ్ జి గ్రూప్ ల ప్రతినిధులు ఓటర్‌టర్న్ అవుట్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,శ్రీ నిధి గ్రూప్ సభ్యులతో స్పెషల్ టిఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ సమావేశాలు నిర్వహిస్తూ ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారు. వ్యాపార కూడళ్ళు, పార్కులు ,బ్యాంకులు, షాపింగ్ మాల్స్,ప్రధాన కూడళ్ల వద్ద, మార్కెట్లలో,హోటల్స్, బస్తీలలో వివిధ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు.ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓ టు హక్కు వినియోగించుకోవాలనిచెప్పడం, పోలింగ్ తేదీ స్టిక్కర్ వేయడం ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

# నోటాకు మెజారిటీ వస్తే ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవాళ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఒకవేళ ఎన్నికల్లో నోటాకు ఎక్కువ ఓట్లు పోలైతే, అప్పుడు ఆ నియోజకవర్గ ఎన్నికను రద్దు చేయాలని, అక్కడ మళ్లీ ఎన్నిక నిర్వహించాలని దాఖలైన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘానికి కోర్టు నోటీసులు ఇచ్చింది. నోటాకు ఓట్లు ఎక్కువ పోలైతే ఆ పరిస్థితుల్లో ఎలాంటి రూల్స్ అమలులో ఉండాలన్న అంశంపై ఆ పిటీషన్‌లో కోరారు. నోటా కన్నా స్వల్ప స్థాయిలో ఎక్కువ ఓట్లు పోలైన అభ్యర్థులను అయిదేళ్ల పాటు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండే రీతిలో రూల్స్‌ను రూపొందించాలని ఆ పిటిషన్‌లో సుప్రీంను కోరారు.



# పాలస్తీనా అనుకూల నిరసనలు విద్యార్థుల అరెస్ట్‌తో అట్టుడుకుతున్న యూఎస్ వర్సిటీలు

**డేస్క్, నేటిధాత్రి:**
పాలస్తీనా అనుకూల నిరసనలతో అమెరికాలోని ప్రఖ్యాత యూనివర్సిటీలు అట్టుడుకుతున్నాయి. గాజా పోరులో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పలు విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులు వారం రోజులుగాఆందోళనలను కొనసాగిస్తున్నారు. తరగతి గదులను బహిష్కరించి పాలస్తీనాలకు అనుకూలంగా నిరసనలు చేపడుతున్నారు దీంతో సామూహిక అరెస్టులు, తరగతుల బహిష్కరణ తో వర్సిటీలు అట్టుడుకుతున్నాయి. గత వారం రోజుల్లో అమెరికా వ్యాప్తంగా ఉన్న వర్సిటీల నుంచి సుమారు 550 మంది విద్యార్థులను అరెస్ట్ చేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గత వారం న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయంలో 100 మందికిపైగా నిరసనకారులను అరెస్ట్ చేసిన తర్వాత నిరసనలు తీవ్రతరమయ్యాయి. దీంతో నిరసనకారులను స్థానిక పోలీసులు ఎక్కడిక్కడ



అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలిస్తున్నారు. ఇక నిన్న ఒక్కరోజే 60 మందికిపైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు మీడియా వర్గాలు తెలిపాయి. గురువారం జార్జియాలోని అట్లాంటాలో గల ఎమోరీ విశ్వవిద్యాలయంలో 20 మంది కమ్యూనిటీ సభ్యులతో సహా 28 మందిని అరెస్ట్ చేశారు. ఇండియానా వర్సిటీలో కనీసం 33 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు రాయిటర్స్ నివేదించింది. కొందరు నిరసన కారులు సిబ్బందిపై బాటిళ్లు విసరడం వంటి చర్యలకు దిగడంతో వారిని అదుపు చేసేందుకు అధికారులు పెప్పర్ బాల్స్‌ను ప్రయోగించాల్సి వచ్చింది. ఇక ఇండియానా వర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన టెంట్లను తొలగించేందుకు ఆందోళనకారులు నిరాకరించారు. టెంట్లు వేయొద్దని ఎన్ని సార్లు వార్నింగ్ ఇచ్చినా ఆ విద్యార్థులు పట్టించుకోలేదని, దాంతో వాళ్లను అరెస్టు చేయాల్సి వచ్చినట్లు వర్సిటీ అధికారులు తెలిపారు.

# పెళ్లింట తీవ్ర విషాదం

**డేస్క్, నేటిధాత్రి:**
పెళ్లింట తీవ్ర విషాదం నెలకొంది. ఇంటి ముందు వేసిన పెళ్లి పందిరిలో అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బీహార్ రాష్ట్రంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. దర్భంగా లోని బహెరా ప్రాంతంలోగల అలీనగర్‌లో గురువారం రాత్రి 11:15 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేడుకలో భాగంగా రాత్రి పటాకులు కాల్చారు. ఆ నిప్పు రవ్వలు పెళ్లి పందిరికి అంటుకోవడంతో మంటలు చెలరేగాయి. లోపల ఉంచిన కొన్ని మండే పదార్థాల కారణంగా మంటలు వేగంగా మండపం మొత్తం వ్యాపించాయి. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఆరుగురు ప్రాణాలు



కోల్పోయారు. మృతులను సునీల్ పాశ్వాన్ (26), లీలాదేవి (23), కంచన్ దేవి (26), సిద్ధాంత్ కుమార్ (4), శశాంక్ కుమార్ (3), సాక్షి కుమారి (5)గా గుర్తించారు. అగ్ని ప్రమాదంలో మూడు ఆవులు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

# రెండో విడత పోలింగ్ గూగుల్ ప్రత్యేక డూడుల్ చూశారా..?




**డేస్క్, నేటిధాత్రి:**
పెళ్లింట తీవ్ర విషాదం నెలకొంది. ఇంటి ముందు వేసిన పెళ్లి పందిరిలో అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బీహార్ రాష్ట్రంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. దర్భంగా లోని బహెరా ప్రాంతంలోగల అలీనగర్‌లో గురువారం రాత్రి 11:15 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేడుకలో భాగంగా రాత్రి పటాకులు కాల్చారు. ఆ నిప్పు రవ్వలు పెళ్లి పందిరికి అంటుకోవడంతో మంటలు చెలరేగాయి. లోపల ఉంచిన కొన్ని మండే పదార్థాల కారణంగా మంటలు వేగంగా మండపం మొత్తం వ్యాపించాయి. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులను సునీల్ పాశ్వాన్ (26), లీలాదేవి (23), కంచన్ దేవి (26), సిద్ధాంత్ కుమార్ (4), శశాంక్ కుమార్ (3), సాక్షి కుమారి (5)గా గుర్తించారు. అగ్ని ప్రమాదంలో మూడు ఆవులు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.


# టిక్‌టాక్‌ను అమ్మడం లేదు అమెరికాకు తేల్చిచెప్పిన చైనా కంపెనీ

**బీజింగ్, నేటిధాత్రి:**
టిక్‌టాక్ ఓ పాపులర్ వీడియో యాప్ అన్న విషయం తెలిసిందే. అయితే ఆ చైనీస్ యాప్‌పై అమెరికాలో ఓ చట్టాన్ని చేశారు. ఆ యాప్‌ను అమ్మివేయాలని లేదంటే బ్యాన్ చేస్తామని ఇటీవల అమెరికా హెచ్చరించింది. ఆ హెచ్చరికల నేపథ్యంలో టిక్‌టాక్ చైనీస్ కంపెనీ బైట్‌డ్యాన్స్ ఓ ప్రకటన చేసింది. టిక్‌టాక్‌ను అమ్మే ఆలోచన లేనట్లు ఆ సంస్థ వెల్లడించింది. బైట్‌డ్యాన్స్ కంపెనీ తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఈ విషయాన్ని పోస్టు చేసింది. అమెరికా ఉభయసభలు రూపొందించిన చట్టాన్ని కోర్టులో సవాల్ చేయనున్నట్లు ఇటీవల టిక్ టాక్ కంపెనీ తెలిపింది. టిక్‌టాక్‌ను అమ్మే లేదా బ్యాన్ చేసే చట్టంపై బుధవారం అధ్యక్షుడు బైడెన్ సంతకం చేశారు. బైట్‌డ్యాన్స్ కంపెనీపై చైనా ప్రభుత్వ ఆధిపత్యం ఏమీలేదని టిక్‌టాక్ పదేపదే వెల్లడించిన విషయం తెలిసిందే.




అమెరికా కోర్టులో టిక్‌టాక్ గురించి పోరాటం చేస్తామని దాని ఓనర్ షోవు జి చివ్ తెలిపారు. ఓ ఆన్‌లైన్ వీడియోలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. బైట్‌డ్యాన్స్‌లో చైనీస్ వ్యవస్థాపకుడికి 20 శాతం మాత్రమే షేర్లు ఉన్నాయి. ఇక మరో 60 శాతం షేర్లు ఇన్వెస్టర్ల వద్ద ఉన్నాయి. దాంట్లో అమెరికా కంపెనీ కార్లైల్ గ్రూపు, జనరల్ అట్లాంటిక్, సుస్‌కెన్నా ఇంటర్నేషనల్ గ్రూపులు ఉన్నాయి. మరో 20 శాతం షేర్లు కంపెనీ ఉద్యోగుల ఆధీనంలో ఉన్నాయి. బైట్‌డ్యాన్స్‌లో ఉన్న అయిదుగురు బోర్డు సభ్యుల్లో ముగ్గురు అమెరికన్లే ఉన్నారు.

# అలాగైతే భారత్‌లో వాట్సాప్ ఉండదు




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
గోప్యతను వదిలేయాల్సి వస్తే వాట్సాప్ భారత్ నుంచి బయటకు వెళ్లిపోతుందని 'మెటా' సంస్థ ఢిల్లీ హైకోర్టుకు వెల్లడించింది. ఐటీ రూల్స్ %-% 2021లోని 4(2) నిబంధనను సవాల్ చేస్తూ వాట్సాప్ యాజమాన్య సంస్థ మెటా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఏదైనా పోస్ట్ లేదా సమాచారం మొదట ఎవరి వద్ద నుంచి వచ్చిందనేది సోషల్ మీడియా సంస్థలు గుర్తించాలని ఈ నిబంధన చెప్తున్నది. అయితే, ఇలా చేయాలంటే కోట్లాది మెసేజ్‌లను ఏండ్ల తరబడి స్టోర్ చేయాల్సి ఉంటుందని వాట్సాప్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఎండ్ టూ ఎండ్ ఎంక్రిప్షన్ (ఎక్కడా మెసేజ్ స్టోర్ కాకుండా నేరుగా పంపించిన వారి నుంచి అందుకునే వారికి వెళ్లడం) విధానానికి విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. ఎండ్ టూ ఎండ్ ఎంక్రిప్షన్ వల్ల గోప్యత ఉంటుందనే నమ్మకంతోనే వినియోగదారులు వాట్సాప్‌ను వినియోగిస్తున్నారని, దీనికి భంగం కలిగే పరిస్థితే వస్తే తమపై వినియోగదారుల నమ్మకం దెబ్బతింటుందని వివరించారు.

# హార్లిక్స్‌పై 'హెల్త్ డ్రింక్' లేబుల్ తొలగింపు




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ప్రసిద్ధి గాంచిన హార్లిక్స్.. కంపెనీ తన లేబుల్‌పై కీలక మార్పులు చేసింది. 'హార్లిక్స్'ను 'హెల్త్ డ్రింక్'గా పేర్కొన్న 'హిందుస్తాన్ యూనిలీవర్' (హెచ్‌యూఎల్), దాన్ని తొలగించి..'ఫంక్షనల్ న్యూట్రీషినల్ డ్రింక్స్'గా మార్చింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల మేరకు హెచ్‌యూఎల్ ఈ మార్పును చేపట్టినట్టు తెలుస్తున్నది. బోర్న్‌వీటా, హార్లిక్స్‌లలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నాయన్న ఆరోపణలు రావటంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ దీనిపై స్పందిస్తూ, ఈ అంశంపై విచారణ జరపాలని 'ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ'ని ఆదేశించింది. దీంతో కంపెనీలు తమ ఆహార ఉత్పత్తుల లేబుల్‌పై మార్పులు చేసినట్టు తెలుస్తున్నది.

# భారీ వర్షాలతో దెబ్బతిన్న జైలు 118 మంది ఖైదీలు పరార్



**అబూజ, నేటిధాత్రి:** నైజీరియాలోని ఓ జైలు నుంచి 118 మంది ఖైదీలు పరారయ్యారు. దేశ రాజధాని అబూజ సమీపంలోని సులేజాలో బుధవారం రాత్రి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పట్టణంలోని జైలు ప్రహరీతోపాటు పలు భవనాలు దెబ్బతిన్నాయి. అదను చూసుకుని 118 మంది ఖైదులు జైలు నుంచి పరారయ్యారని అధికారులు వెల్లడించారు. పారిపోయిన వారికోసం గాలిస్తున్నామని, ఇప్పటివరకు 10 మందిని పట్టుకోగలిగామని చెప్పారు. మిగిలినవారి కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నదని తెలిపారు. అయితే తప్పించుకున్నవారు ఎవరనే విషయాలను వెల్లడించారు. గతంలో ఇదే జైలులో బోకో హరామ్ గ్రూప్ సభ్యులను బంధించారు. పరారైనవారిలో వారుకూడా ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నైజీరియా జైళ్ల నుంచి ఖైదీలు తప్పించుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఉగ్రవాదుల దాడులు, వసతుల లేమి కారణంగా ఈ మధ్యకాలంలో దేశంలోని జైళ్ల నుంచి ఖైదీలు పారిపోయిన ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. 2022 జూలైలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉండే అబూజా జైలు నుంచి సుమారు 600 మంది ఇస్లామిక్ స్టేట్ ఖైదీలు పరారయ్యారు. అయితే వారిలో 300 మందిని పోలీసులు తిరిగి పట్టుకున్నారు.

# ఆసుపత్రి నుంచి వచ్చి ఓటేసిన నారాయణమూర్తి



**డేస్క్, నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. దీంతో సామాన్య ప్రజలతో పాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఇక ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి ఆయన భార్య, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి సైతం బెంగళూరులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నారాయణమూర్తి ఆసుపత్రి నుంచి నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 'ప్రతి ఐదేళ్లకు ఒకసారి మనం ఈ ఓటు హక్కును పొందుతాము. ఎంతో ఆలోచించి బాధ్యతాయుతంగా ఈ హక్కును వినియోగించుకోవాలని. ఈ అవకాశాన్ని ఎవరూ వదులుకోవద్దు' అని ఓటర్లకు సూచించారు. 77 ఏళ్ల నారాయణమూర్తి అనారోగ్యంతో ఉన్నప్పటికీ ఓటు వేసేందుకు ఆసుపత్రి నుంచి నేరుగా వచ్చారని ఆయన భార్య, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి తెలిపారు. 'నారాయణమూర్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు. ఇవాళ డిశ్చార్జ్ అయ్యి ఇక్కడికి వచ్చారు. ఓటు వేసిన తర్వాత ఆయన్ని ఇంటికి తీసుకెళ్తాము' అని సుధామూర్తి తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ బయటకు వచ్చి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాగా, ఈ దశలో 13 రాష్ట్రాల్లోని 89 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో కర్ణాటకలో 14 స్థానాలకు ఓటింగ్ జరుగుతోంది. ఇక మొత్తం 13 రాష్ట్రాల్లో కలిపి 1,206 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 15.88 కోట్ల మంది ఓటర్లు మ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 8.08 కోట్ల మంది పురుషులు, 7.8 కోట్ల మహిళలు ఉన్నారు. వీరికోసం 1.67 లక్షల పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

# ఒంటరిగా వెళ్తుంటే బలవంతంగా లాక్కెళ్లి



**మూసాపేట, నేటిధాత్రి:**
మహిళపై లైంగికదాడికి పాల్పడి, ఆ తర్వాత హత్య చేసిన నిందితులను కూకట్‌పల్లి పోలీసులు గురువారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కూకట్‌పల్లి పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. ఈ నెల 21న తెల్లవారు జామున కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ఓ భవనం సెల్లారులోని షట్టరు ముందు గుర్తు తెలియని మహిళా(45)పై ఇద్దరు యువకులు లైంగికదాడికి పాల్పడి, హత్య చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. రెండు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు. నిందితులిద్దరిని సంగారెడ్డిలో అదుపులోకి తీసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి%ొ బీహార్‌కు చెందిన నితీష్ కుమార్(24), మరోనిందితుడు మైనర్. వీరిద్దరూ సంగారెడ్డిలోని తిరుమల బార్ అండ్ రెస్టారెంట్‌లో వేటార్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 20న బీహార్‌కు వెళ్తున్న తమ స్నేహితుడిని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దించి, అక్కడి నుంచి బైక్‌పై సంగారెడ్డికి బయలుదేరారు. మార్గమధ్యలో ప్రశాంత్‌నగర్‌లో టీ తాగడానికి ఆగారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న వారికి అటుగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ కనిపించింది. ఆమెను గమనించి స్థానికంగా ఉన్న ఓ భవనం సెల్లారులోకి బలవంతంగా లాక్కెళ్లారు. ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించడంతో ఆమె ప్రతిఘటించింది. దీంతో ఆమె తలను నేలకు బలంగా కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి, మృతిచెందింది. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు బైక్ నంబర్, సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను సంగారెడ్డిలో గుర్తించి, అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసును చాకచక్యంగా ఛేదించిన ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్, డీఐ వెంకన్న, ఎస్సైలు రామకృష్ణ, ఆర్.ప్రేమ్‌సాగర్, జి.చంద్రకాంత్, ఇంద్రసేనారెడ్డి, కానిస్టేబుళ్లు ఎం.నవీన్, జయంత్, రాంచందర్, ఎండీ షకీల్‌ను ఏసీపీ అభినందించారు.


# బుర్కినాఫాసోలో 200 మందికిపైగా ఊచకోత

**డాకర్, నేటిధాత్రి:**
బుర్కినా ఫాసో దేశ ఆర్మీపై మానవ హక్కుల సంఘం తీవ్ర ఆరోపణలు చేసింది. మిలిటెంట్లకు సహకరిస్తున్నారనే ఆరోపణలపై 223 మంది పౌరులను ఆర్మీ ఊచకోత కోసిందని హ్యూమన్ రైట్స్ వాచ్ వెల్లడించింది. బాధితుల్లో పిల్లలు, పసికందులు ఉన్నారంది. దేశ ఉత్తర ప్రాంత గ్రామాలైన నాండిన్, సోరోలపై ఫిబ్రవరిలో ఈ ఊచకోత జరిగిందని తెలిపింది.



# యూపీఎస్‌సీ 2025 ఉద్యోగ క్యాలెండర్ విడుదల

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కేంద్రంలోని ఉద్యోగ ఖాళీల భర్తీకి నిర్వహించే పరీక్షల క్యాలెండర్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) విడుదల చేసింది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు నిర్వహించే పరీక్షల తేదీలను చార్ట్‌లో పొందుపరిచింది. ఆ ఏడాది జనవరి 22 నుంచి ఫిబ్రవరి 11 వరకు సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు దరఖాస్తులు స్వీకరించి 25న పరీక్ష నిర్వహిస్తారు. అదే ఏడాది ఆగస్టు 22 నుంచి ఐదు రోజుల పాటు యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. అలాగే సీబీఐ (డీఎస్పీ), ఇంజనీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ), సీఐఎస్ఎఫ్, ఎన్‌డీఏ,




ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ ప్రిలిమినరీ, మెయిన్స్, సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్, సీడీఎస్, కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ తదితర ఉద్యోగ నియామక షెడ్యూల్‌ను ఆ చార్ట్‌లో వివరించింది.

# ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్ అంటూ..

**సిటీబ్యూరో, నేటిధాత్రి:**
సిటీబ్యూరో మీ పేరుతో వచ్చిన ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్, గడువు తీరిన ఏడు పాస్‌పోర్టులు ఉన్నాయంటూ ముంబై సైబర్‌క్రైమ్ ఆఫీసర్స్ పేరుతో బెదిరించిన సైబర్‌నేరగాళు ఓ మాజీ ఉద్యోగి నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ.50 లక్షలు దోచేశారు. పోలీసుల కథ నం ప్రకారం.. నగరానికి చెందిన బాధితుడికి ఓ కాల్ వచ్చింది. ముంబై సైబర్‌క్రైమ్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నట్టు చెప్పారు. మీరు వెంటనే వీడియో కాల్‌లోకి రావాలంటూ చెప్పి, స్కైప్‌లో వీడియో కాల్ చేశారు. మీ పేరుతో వచ్చిన పార్శిల్‌కు మీ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్లు లింక్ అయి ఉన్నాయి, అందులో డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరించారు. మా విచారణకు మీరు సహకరించకపోతే వెంటనే హైదరాబాద్‌లో ఉండే పోలీసులు వచ్చి మిమ్మల్ని అరెస్ట్ చేస్తారంటూ ఒత్తిడి చేశారు. మీ పేరుతో 20 బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, అన్నింటికి ఈ ఆధారే ఉపయోగించాలంటూ స్కైప్‌లో మాట్లాడారు. మీ వద్ద ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలు చెప్పండంటూ బాధితుడి వద్ద నుంచి హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకున్నారు. ఆ బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 49,35,134 నగదును నేరగాళ్లు తమ ఖాతాల్లో బదిలీ చేసుకున్నారు. కేసు విచారణ జరుగుతున్నదని, డబ్బు తిరిగి మీకే ఇచ్చేస్తామంటూ నమ్మించి, ఆ డబ్బులన్ని కాజేశారు. ఆ షాక్ నుంచి తేరుకున్న బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# పలువురు ఓటర్లను కలిసి ఎంపీ రంజిత్ రెడ్డికి

## గెలిపించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు



**కూకట్పల్లి, నేటిదాత్రి:**
శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ వెంకటరమణ కాలనీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సీని యర్ నాయకులు,ఆ కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు,నాయకులు రాజేష్,తన్నీ రు ప్రసాద్,మహిళా నాయకురాలు లక్ష్మి వారి బృందం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి చేవెళ్ల ఎంపీగా నిలబడిన రంజిత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాల ని వారు కోరారు. ఈ సందర్భంగా పలు అపార్ట్మెంట్లు ఇళ్లలో వాణిజ్య సముదా యాల వద్ద ఓటరులను కలిసి వారికి కరపత్రాలను అందిస్తూ,గత 10 సంవత్సరాలుగా పార్లమెంట్ అభ్యర్థిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మంచి వ్యక్తిగా పేరున్న వ్యక్తి ఎవరు వెళ్లిన కాదన కుండా అన్నా అంటే నేనున్నా మంచి వ్యక్తిత్వం ఉన్న మహామనిషి ని గెలిపించు కొని మనకు కావల్సిన అభివృద్ధిని చే సుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈరోజు చాలా వరకు వెంకటరమణ కాలనీ గోకుల్ ప్లాట్స్ లోని వందల మంది ఓటర్లు కలిసి తమ అభ్యర్థిని చూపించి ఇతనికి మీ అమూ ల్యమైన ఓటు వేయాలని వారు అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ కాలనీ గోకుల్ ప్లాట్స్‌ని పలువురు చోటా,మోటా నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఓటర్లను కలిసి వారికి కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లు ఉంటే మనం అనుకున్న 6 సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో పొందవచ్చు అన్నారు. ప్రస్తు తం ఎన్నికల నిబంధనలను అనుసరించి వాటిని మళ్లీ ఎన్నికలయ్యాక ప్రతి ఒక్క రికి పొందేలా చూడాల్సిన బాధ్యత తాము తమ బాసుకి తెలియజేసి మీకు న్యాయంగా అందేలా చూస్తామని ప్రచారంలో పాల్గొన్న నాగేశ్వరరావు పలువురు ఓటర్లకు హామీ ఇచ్చారు.


# విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై శ్రీధర్

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో శుక్రవారం రోజున పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో జైపూర్ ఎస్సై శ్రీధర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ ఎస్ఎస్సి మరియు ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన కృంగిపోతున్నారని మరియు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అలాంటి ఆలోచనలు రావడం చాలా బాధాకరమైన విషయమని, ఎప్పుడు ధైర్యంగా నమ్మకంతో ముందడుగు వేస్తూ జీవించాలని, చిన్న చిన్న విషయాలకు కూడా ఆత్మహత్యలు వంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని, పిల్లలందరూ మీ తల్లిదండ్రుల యొక్క కష్టాలను మీకోసం పడే ఆరాటాన్ని ,మీరు పంచే అనురాగాన్ని ఆనందాన్ని పొందటానికి ఎదురుచూస్తూ ఉండే ఆ కళ్ళల్లో విషాదాన్ని నింపే ఆలోచనలు చేయకూడదని సూచించారు. అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లల యొక్క మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని ధైర్యం చెప్పి అండగా నిలవాలని నిత్యం



పిల్లలను గమనిస్తూ ఉండాలని తెలిపారు. పరీక్షలలో ఫెయిల్ అయినంత మాత్రాన ఆధైర్య పడాల్సిన అవసరం ఏమీ లేదని మళ్లీ ప్రయత్నం చేసి ఉత్తీర్ణత సాధించవచ్చునని విద్యార్థులకు హితువు పలికారు. విద్యార్థులు చాలా చిన్న వయసులోనే చెడు సావాసాల ద్వారా మాదకద్రవ్యాలకు,మత్తు పదార్థాలకు, గంజాయి ,మద్యపానం మొదలగు ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని, అలాంటి ఆలోచనలని మొగ్గలోనే తుంచి వేయాలని, బంగారు భవిష్యత్తును నాశనం చేయడానికి ముఖ్య కారణం చెడు వ్యసనాలేనని విద్యార్థులందరూ ఇది గమనించి అలాంటి వాటికి దూరంగా ఉండి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని భావితరాలకు అదర్శంగా నిలవాలని తెలిపారు. పిల్లల ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నలభైలో ఇలా



**డేస్క్, నేటిధాత్రి:**
వయసుతోపాటే వచ్చే చిన్నచిన్న సమస్యలు దీర్ఘకాలిక అనారోగ్యాన్ని తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది. అందుకే పెరుగుతున్న వయసుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేందుకు వెచ్చించే సమయాన్ని కూడా పెంచుకోక తప్పదు. వ్యాయామంతోపాటు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వయసు కారణంగా వచ్చే వివిధ సమస్యలు దరిచేరవు. ఆరోగ్యం కోసం, శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి చాలామంది వ్యాయామాన్ని ఆశ్రయిస్తారు. అదే సమయంలో తగిన విశ్రాంతి తీసుకోరు. అలసిన శరీరం బడలిక తీరకపోతే ఆరోగ్యం వేగంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనివల్ల రోజంతా నిస్సత్తువగా ఉంటుంది. రోగనిరోధక శక్తి కూడా క్రమంగా తగ్గుతుంది. అందుకే వ్యాయామంతోపాటు వీలైనంత మేరకు విశ్రాంతికి కూడా ప్రాధాన్యమివ్వాలి.

### డూ వర్కవుట్

40 ఏండ్లు దాటాక స్త్రీలకు రకరకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వీటినుంచి బయటపడేందుకు గూగుల్ గురు ప్రవచించిన వ్యాయామాలు చేస్తుంటారు. ఇందులో ఎక్కువ భాగం గుండె ఆరోగ్యానికి సంబంధించిన ఎక్సర్‌సైజులే ఉంటాయి. అయితే అలాకాకుండా కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలపై కాస్త శ్రద్ధ పెంచుకోవాలి. లేకుంటే ఎముకలు క్రమంగా బలహీనమై అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. నిపుణుల పర్యవేక్షణలో సరైన వర్కవుట్లు చేయడం అవసరం.

### యోగా, ధ్యానం

వర్కవుట్ల వల్ల కండరాలు బలపడతాయి. అదే సమయంలో శరీరం ఫ్లెక్సిబిలిటీ కోల్పోతుంది. యోగా, ధ్యానంతో ఎప్పట్లా ఫ్లెక్సిబుల్‌గా ఉంచుకోవచ్చు.

### పోషకాహారం

ఎన్ని చేసినా.. సరైన పోషకాహారం తీసుకోకపోతే ఆశించిన ప్రయోజనం ఉండదు. డైట్ చార్ట్‌లో సంతులిత ఆహారం లేకపోతే అది తీవ్ర సమస్యలకు దారి తీయొచ్చు. క్రాష్ డైట్, ప్రాసెస్ చేసిన ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి. ప్రొటీన్లు, విటమిన్లు తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. అన్నిటికంటే ముఖ్యంగా శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి.

# నెవర్ వాక్ ఎలోన్ యాప్‌తో సేఫ్‌గా

**డేస్క్, నేటిధాత్రి:**
నగరం, గ్రామం ఎక్కడైనా మహిళలు ఒంటరిగా ప్రయాణించాలంటే భయపడుతున్నారు. నిర్మానుష్య ప్రదేశాల్లో, చీకటి పడిన తర్వాత మహిళలు ఒంటరిగా ప్రయాణించడం అంత సేఫ్ కాదు. సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలు వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తున్నది బీ సేఫ్ యాప్. ఎవరినుంచైనా, ఎక్కడైనా లైంగిక వేధింపులు ఎదురైన సమయంలో మహిళలకు భద్రత కల్పించేందుకు బీ సేఫ్ ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా ఆ వ్యక్తి ఉన్న ప్రదేశం, సమయం సన్నిహితులకు తెలిసిపోతుంది. నెవర్ వాక్ ఎలోన్ అనే ట్యాగ్ లైన్‌తో బీ సేఫ్ యాప్ రూపొందించారు. ఈ యాప్ ద్వారా స్నేహితులు, కుటుంబం, సహోద్యోగులు, భాగస్వాములు సహా వ్యక్తిగత భద్రతా నెట్‌వర్క్‌ను రూపొందించుకునేందుకు అవకాశం ఉంది. లైవ్ స్ట్రీమింగ్, ఆటోమేటిక్ ఆడియో, వాయిస్ అలారం యాక్టివేషన్, రియల్



టైమ్ యూజర్ మూవ్‌మెంట్‌ను ట్రాక్ చేయవచ్చు. అదే సమయంలో వీడియో రికార్డింగ్ సిస్టమ్ కూడా ఈ యాప్‌లో ఉంది. ఒక దారుణ సంఘటన తర్వాత చార్లెన్, ఆమె తండ్రి కలిసి బీ సేఫ్ యాప్‌ను అభివృద్ధి చేశారు. ఏబీసీ, సీఎన్ఎన్, ఎన్ బీబీసీ, ఫాక్స్ న్యూస్, ఫోర్బ్స్ తదితర ప్రసార మాధ్యమాల్లోఈ యాప్‌పై కథనాలు వచ్చాయి. ఇప్పటికే మిలియన్ల మంది బీ సేఫ్ డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగిస్తున్నారు.

# తూర్పు ఆఫ్రికా దేశాలను వణికిస్తున్న భారీ వర్షాలు

## టాంజానియాలో 155 మంది మృతి



**డేస్క్, నేటిదాత్రి:**
తూర్పు ఆఫ్రికా దేశాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు టాంజానియా కెన్యా, బురుండీల్లో వరదలు సంభవించాయి. దీంతో ఆయా దేశాల్లో పరిస్థితులు దయనీయంగా మారాయి. పలు ప్రధాన నదులు ఉప్పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలకు టాంజానియా దేశంలో సుమారు 155 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ ప్రధాని కాసిమ్ మజాలివా తాజాగా వెల్లడించారు. బలమైన గాలులు, వరదల కారణంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంట నష్టంతోపాటు రోడ్లు, వంతెనలు, రైల్వేలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పలు చోట్ల కొండచరియలు కూడా విరిగిపడినట్లు చెప్పారు. ఈ వర్షాల కారణంగా సుమారు 236 మంది గాయాలపాలైనట్లు తెలిపారు. 51 వేలకు పైగా ఇల్లు ధ్వంసమయ్యాయని, సుమారు రెండు లక్షల మంది వరదలకు ప్రభావితమయ్యారని ప్రధాని కాసిమ్ పేర్కొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమర్జెన్సీ సర్వీసెస్ సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వదల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వివరించారు. మే నెలలో కూడా వర్షాలు కొనసాగుతాయని కాసిమ్ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభావిత ప్రాంతాలను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఇక టాంజానియా పొరుగు దేశాలైన కెన్యా, బురుండీలలో కూడా భారీ వర్షాల కారణంగా పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి. కెన్యాలో వర్షాల కారణంగా 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. తూర్పు ఆఫ్రికా ప్రాంతం ప్రస్తుత వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైనట్లు స్థానిక అధికారులు తెలిపారు.

# వేలిముద్రల నగలు తీపి జ్ఞాపకాలను ఒదిగిన స్పెషల్ జువెలరీ

**డేస్క్, నేటిధాత్రి:**
మహిళలు కాలానుగుణంగా తమ ఆహార్యానికి నిండుదనాన్నిచ్చే సంప్రదాయ నగలకు పెద్దపీట వేస్తూనే%ౌ% ట్రెండ్‌కు తగిన నగలకూ ప్రాధాన్యం ఇస్తూ ఫ్యాషన్ ఫాలో అవుతుంటారు. అందువల్ల రోజురోజుకూ మగువలను మెప్పించే రకరకాల నగలు మార్కెట్లోకి వస్తూనే ఉన్నాయి. ఈతరాన్ని ఆకట్టుకునేలా చెరగని గుర్తుల్ని ముద్రించుకుని మహిళల మేనిపై ఒదుగుతున్నవే ఫింగర్‌ప్రింట్ జువెలరీ (వేలిముద్రల నగలు). ప్రేమించిన వారి గుర్తుగా తీపి జ్ఞాపకాలను ఒదిగిన ఈ స్పెషల్ జువెలరీ విశేషాలేంటో తెలుసుకుందాం.. మనం ఇష్టపడే వ్యక్తులు, వారు ఇచ్చే బహుమతులు ఎప్పుడూ ప్రత్యేకమే. పుట్టినరోజు, పెండ్లిరోజు, ప్రేమికుల రోజు.. సందర్భం ఏదైనా ఆత్మీయులు ఇచ్చే కానుకల్ని తీపి జ్ఞాపకాలుగా దాచుకుంటాం. అమ్మమ్మ కాసులపేరు, నాయనమ్మ నానుపట్టి, అమ్మ ఇచ్చిన దుద్దులు, నాన్న కొన్న పట్టీలు.. ఇలా మహిళలు ధరించే ప్రతి ఆభరణానికీ ఓ ప్రత్యేకత ఉంటుంది. దాని వెనుక జ్ఞాపకాలు అల్లుకున్న ఓ అందమైన కథ మెరుస్తుంటుంది. ఆభరణాలు అందాన్నే కాదు మనసుపొరల్లో నిక్షిప్తమైన జ్ఞాపకాలనూ నింపుకొని మరింత అందంగా మెరిసిపోతాయి. ఇష్టమైన వ్యక్తులు ఇచ్చే నగలే కాదు, వారి వేలిముద్రలనూ అందమైన నగలుగా అలంకరించుకుంటున్నారు ఆధునిక మహిళలు. ఈతరం పడచులు ఆభరణాల ఎంపికలో అందంతోపాటు అన్ని సందర్భాల్లో ధరించేందుకు అనువుగా ఉండే వాటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ట్రెండ్‌కు అనుగుణంగా సన్నటి చైన్లు, వాటికి పెండెంట్లు, ఉంగరాలు, బ్రేస్‌లెట్లపై వేలిముద్రలను ముద్రించి అందమైన గుర్తులుగా మలుస్తున్నారు తయారీదారులు. చిన్నపిల్లల కాళ్లు, చేతుల అచ్చులు వేయించుకోవడం లేటెస్ట్ టేస్ట్. దీనికి కొనసాగింపుగా తల్లిదండ్రుల ప్రేమకు గుర్తుగా పురుడుపోసుకున్న పిల్లలకు వారి జ్ఞాపకంగా ఈ వేలిముద్రల నగలను అలంకరిస్తున్నారు. తల్లిదండ్రుల వేలిముద్రలను హృదయాకార లాకెట్లపై ముద్రించి చైన్లకు జోడిస్తున్నారు. వేలిముద్రలతోపాటు పేర్లు, నామధేయంలోని మొదటి అక్షరం కూడా ఈ నగల్లో అందంగా అమరిపోతున్నాయి. ప్రత్యేకమైన తేదీలు ఈ వేలిముద్రల పక్కనచేరి అందమైన కీ చైన్లు, నేమ్‌ప్లేట్లుగా అందుబాటులోకి వచ్చేశాయి. ఇంకెందుకు ఆలస్యం.. మీ ప్రేమ గుర్తులనూ నగలుగా మలుచుకోండి!



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిటిసి సభ్యులు మహ్మద్ బషీర్

**ఎండపల్లి, నేటిధాత్రి:**
ఎండపల్లి మండలం గోడిశేలపేట గ్రామంలో మహ్మద్ రఫిక్ చెల్లా వివాహ వేడుకకు మరియు ఎండపల్లి కి చెందిన కనుకుట్ల లక్ష్మి కూతురు వివాహ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండ పల్లి ఎంపిటిసి సభ్యులు మహ్మద్ బషీర్ హాజరై నూతన వదూవరులను ఆశీర్వాదించారు, మరియు వధువు కుటుంబానికి వంటకు కావాల్సిన 25 కిలోల బియ్యం మరియు 5000.రూపాయలు అందజేసి,కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు, ఈ వేడుకలకు కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి సత్యనారాయణ



రావు తోడేటి బాల్లింగ్ మంతెన నర్సయ్య దేవి రవీందర్ కుసుమ రాజు మహేష్ తదితులు పాల్గొన్నారు

# 138వ మే డే ను జయప్రదం చేయండి

➤సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

**మరిపెడ, నేటిధాత్రి:**
ప్రపంచవ్యాప్తంగా 138వ మేడేను శ్రామిక కార్మిక వర్గాలు రైతు లేబర్ యూనియన్ వర్గాలు మేడేను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలన్నీ ఏకమై 138వ మే డే విజయవంతం చేయాలని 1867 మొదటి మేడే కార్మిక సంఘాలుగా ఏర్పడి జరపడం జరిగింది 12 గంటలు ఉన్న పని దినాన్ని ఎనిమిది గంటల పరిధినాలపై కదం తొక్కిన కార్మిక కార్మిక వర్గాలు మేడే ద్వారా సాధించుకొని విజయవంతమైనాయి భారత దేశంలో పెట్టుబడిదారుల పాలను అంతం చేసి ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరేయడమే కార్మిక ప్రధాన లక్ష్యం భారతదేశంలో 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో కార్మిక వర్గాలు





దశాబ్ద కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసిన బిజెపి ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి శ్రామిక కార్మిక వర్గాల అనుకూలమైన ఇండియా కూటమిని అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న ఏఐసిటియు నాయకులు నారాయణ అంజి వెంకన్న పాక ఎంకన్న రమేష్ సైదులు బద్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు







# యానిమేషన్‌లో కల్కి ప్రపంచం



కొత్త పాత్రలను పరిచయం చేయనున్న దర్శకుడు నాగ్‌అశ్విన్

'దర్శకుడు నాగ్‌అశ్విన్ ప్రేక్షకులకు కొత్త ప్రపంచం చూపించబోతున్నాడు. కొత్త పాత్రలను పరిచయం చేయబోతున్నాడు. 'కల్కి 2898' ఇండియన్ స్క్రీన్‌పై ముందెన్నడూ చూడని అద్భుతం'. అని ఆ సినిమాకు పనిచేసిన వాళ్లు చెబుతున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న ఈ చిత్రంలో దీపిక పదుకొణే కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దుల్కర్ సల్మాన్‌లతోపాటు మరికొందరు స్టార్లు కూడా ఈ సినిమాలో భాగమైన విషయం తెలిసిందే. 'కల్కి 2898' ప్రభాస్ కెరీర్‌లోనే హైబడ్జెట్ సినిమా. శ్రీమద్భాగవతంలో ప్రస్తావించిన ఓ అంశం ఆధారంగా పురాణపాత్రల నేపథ్యంలో జరిగే ఫాంటసీ, సైంటిఫిక్ థ్రిల్లర్ ఇది. రీసెంట్‌గా ద్రోణసుతుడైన అశ్వద్ధామగా అమితాబ్‌ను మేకర్స్ పరిచయం చేశారు. వందేళ్ల తర్వాతి ప్రపంచరూపం, పరిణామాలూ, పోకడలూ ఇందులో కొత్తగా అనిపిస్తాయని తెలుస్తున్నది. ఈ సినిమా విడుదల తేదీపై ప్రేక్షకుల్లో సందిగ్ధత నెలకొని ఉన్న విషయం తెలిసిందే. మే 9న విడుదల చేయనున్నట్టు వైజయంతీ మూవీస్ సంస్థ కొన్ని నెలల క్రితం ప్రకటించింది. అయితే.. ఆ సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి తారాస్థాయిలో ఉంటుంది. అందుకే.. సినిమా విడుదలపై నిర్మాతలు పునరాలోచనలో పడ్డట్టు సమాచారం. త్వరలోనే కొత్త డేట్‌ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. కాగా, విడుదలకు ముందే, ఈ సినిమాపై ఓ యానిమేషన్ వీడియోను వైజయంతీ మూవీస్ సంస్థ సిద్ధం చేస్తున్నదట. ఆ వీడియో ద్వారా 'కల్కి 2898' ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నట్టు వినికిడి. ఇది ఏ తరహా సినిమానో ఆ వీడియోలో చూపించి, ప్రేక్షకులకు ప్రిపేర్ చేయడమే ఈ వీడియో ముఖ్యోద్దేశమట. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ వీడియోతో అవి మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

## నటిగా నేను బాగా ఇబ్బందిపడ్డ సీన్ అదే



నటిగా లొకేషన్‌లో ఇబ్బందిపడ్డ సందర్భం ఏమైనా ఉందా? అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు మృణాళ్‌ఠాకూర్ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చింది. మృణాల్ అభిమాన నటుడు షాహిద్ కపూర్. ఆయనతో కలిసి నటించిన 'జెర్సీ' చిత్రం నాటి ఆన్ లోకేషన్ ఎక్స్‌పీరియన్స్‌ని మీడియా ముందు నెమరువేసుకుంది మృణాళ్. 'నాకు షాహిద్ అంటే పిచ్చి. అలాంటి నాకు వరంగా వచ్చింది 'జెర్సీ' ఆఫర్. సంబరపడిపోతూ సైన్ చేశాను. నాకు షాహిద్ నవ్వు అంటే చాలా ఇష్టం. లొకేషన్లో ఆయన నవ్వుతుంటే అలాగే చూస్తూవుండేదాన్ని. ఆయన నావైపు చూసి, ఏంటలా చూస్తున్నావ్? అనడిగారు. 'సినిమాల్లోనే కాదు, రియల్‌గా కూడా మీ నవ్వు చాలా బావుంది' అని చెప్పేశాను. ఆయన నవ్వుకున్నారు. షాహిద్‌తో నటించిన రోజుల్ని జీవితంలో మరిచిపోలేను. అదే లొకేషన్‌లో నేను ఇబ్బంది పడ్డ సందర్భం కూడా ఒకటుంది. కథ రీత్యా నేను షాహిద్‌ని చెంపదెబ్బ కొట్టాలి. తనేమో నా అభిమాన నటుడు. ఆయన్ని కొట్టడం అంటే అంతకంటే శిక్ష వేరొకటి ఉండదు. కానీ కథలో కీలకమైన సీన్.. తప్పదు. అందుకే.. నిదానంగా కొడతాను.. మీరు ఎడిట్ చేసుకోండి అని దర్శకుడు గౌతమ్ తిన్ననూరికి చెప్పాను. ఆయన ఒప్పుకోలేదు. గట్టిగా కొట్టాల్సిందే అన్నారు. షాహిద్ కూడా కొట్టమని బలవంతపెట్టాడు. పైగా 'నీ ఎక్స్ బాయ్‌ఫ్రెండ్‌ను గుర్తుచేసుకో.. గట్టిగా కొట్టెయ్..' అంటూ మోటివేట్ చేశాడు. ఆ ఒక్క సీన్ చేయడానికి మూడు గంటలు పట్టింది. షాట్ బాగా రావడానికి రెండుమూడు సార్లు కొట్టాల్సొచ్చింది. నా జీవితంలో నటిగా నేను బాగా ఇబ్బందిపడ్డ సీన్ అదే' అంటూ చెప్పుకొచ్చింది మృణాళ్‌ఠాకూర్.

## నన్ను బహిరంగంగా అవమానించారు: విద్యాబాలన్

'ఫిల్మ్ ఇండస్ట్రీలో బ్యాగ్రౌండ్ లేనివాళ్లకు ఎంత మర్యాద ఇస్తారో, ఎంత చులకనగా చూస్తారో నాకు బాగా తెలుసు. ఎందుకంటే నేను అనుభవించాను కాబట్టి.' అంటూ ఓ ఇంటర్వ్యూలో గత స్మృతులను గుర్తుచేసుకున్నది అందాలభామ విద్యాబాలన్. 'అది 2008. ఫిల్మ్‌ఫేర్ అవార్డుల వేడుక జరుగుతున్నది. అప్పట్లో నేను పెద్దగా మాట్లాడలేకపోయేదాన్ని. పెద్దగా చొచ్చుకుపోయే తత్వం కూడా నాది కాదు. సైలెంట్‌గా వేడుక చూస్తున్నాను. ఉన్నట్టుండి అవార్డు తీసుకోమని నన్ను స్టేజ్‌పైకి ఆహ్వానించారు. 'హేయ్ బేబీ' సినిమాలోని నా కాస్ట్యూమ్‌కి వచ్చిన అవార్డు అది. దాన్ని 'నా-రియల్' అవార్డు అంటారు. అస్సలు ప్రజాదరణ పొందని వారికి ఇచ్చే అవార్డు అది. అందరూ నవ్వుతూ నన్నే చూస్తున్నారు. ఆ సినిమాకు కాస్ట్యూమ్ డిజైనర్‌ని నేను కాదని, అవి ఆయన డిజైన్ చేసిన కాస్ట్యూమ్సనీ.. వాటితో నాకేంటి సంబంధం అని నేను చెబుతున్నా వినలేదు. చివరకు నా దర్శకుడు, కాస్ట్యూమ్ డిజైనర్‌లతో కలిసి ఈ అవార్డు తీసుకుంటాను.. అని అడిగినా ఒప్పుకోలేదు. బలవంతంగా స్టేజ్‌పై తీసుకెళ్లారు. షారుఖ్, సైఫ్ అలీఖాన్‌లు ఇద్దరూ కలిసి ఆ అవార్డు నాకందించారు. నిజం చెబుతున్నాను. ఆ రాత్రి నేను నిద్రపోలేదు. ఏడుస్తూనే ఉన్నాను. ఇలా బహిరంగంగా నన్ను అవమానించే సాహసం చేశారంటే కారణం, పరిశ్రమలో నా వెనుక ఎవ్వరూ లేకపోవడమే.' అంటూ ఆవేదన వ్యక్తపరిచారు విద్యాబాలన్.




## క్రేజీ టాక్.. బిగ్‌బీ మనవడితో స్టార్ హీరో మేనకోడలు రొమాన్స్..!



ఇండస్ట్రీలో వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వసాధారణంగా జరిగేదే. ఈ విషయంలో టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్‌తోపాటు ఇతర సినీ పరిశ్రమలు కూడా వస్తాయి. అయితే స్టార్ సెలబ్రిటీల నటవారసులుగా ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయిన వారు కొందరైతే.. సక్సెస్ కోసం ప్రయత్నించే వారు, సక్సెస్‌లో వెళ్తున్న వారు మరికొందరు. తాజాగా ఈ జాబితాలోకి స్టార్ సెలబ్రిటీ మేనకోడలు సిమర్ భటారియా ఎంట్రీ ఇస్తోంది. ఇంతకీ ఆ స్టార్ సెలబ్రిటీ ఎవరనే కదా మీ డౌటు. బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్. లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నందా నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్ తో ఇప్పటికే డిజిటల్ ఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. టైటిల్‌తో రాబోతున్న అగస్త్య నందా కొత్త సినిమాలో అక్షయ్ కుమార్ మేనకోడలు సిమర్ భటారియా రొమాన్స్ చేసేందుకు రెడీ అవుతుందని బీటౌన్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్తనున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కించనున్నట్టు సమాచారం. అక్షయ్ కుమార్ ఫ్యామిలీ నుంచి యాక్టర్‌గా తన అదృష్టం పరీక్షించుకునేందుకు రెడీ అయిన సిమర్ భటారియాకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు అభిమానులు, మూవీ లవర్స్. మరి తొలి సినిమాతో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టేయబోతుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## పాటల్లేకుండా విజయ్ దేవరకొండ సినిమా


కమర్షియల్ సినిమాల్లో పాటలు తప్పనిసరి. గతంతో పోల్చితే నేటి సినిమాల్లో పాటల సంఖ్యను తగ్గించారు. పూర్తిగా పాటలు లేకుండా సినిమాలు తీయడం చాలా అరుదు. అలాంటి అరుదైన ప్రయత్నమే చేయనున్నారు అగ్రహీరో విజయ్ దేవరకొండ. అసలు పాటలే లేకుండా సినిమా చేయనున్నారాయన. వివరాల్లోకి వెళితే.. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో తీస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ గూఢచారి పాత్రలో కనిపించనున్నారని తెలిసింది. అయితే ఈ సినిమాలో కథానుగుణంగా పాటల అవసరం లేదట. కేవలం బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మాత్రమే ఉంటుందట. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్. ఆయన ట్యూన్స్‌కు సంగీతప్రియుల్లో మంచి ఫాలోయింగ్ ఉంది. అలాంటి మ్యూజిషియన్ పాటలు లేకుండా సినిమా చేయడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. కథ తాలూకు ఎమోషన్‌ను డిస్టర్బ్ చేయకూడదనే ఉద్దేశ్యంతో పాటలు వొద్దనుకున్నారని అంటున్నారు. అక్కడక్కడా బిట్‌సాంగ్స్ వినిపిస్తాయని, ప్రత్యేకంగా పాటలు మాత్రం ఉండవని చెబుతున్నారు. శుక్రవారం నుంచి ఈ సినిమా తాజా షెడ్యూల్ విశాఖపట్నంలో మొదలుకానుంది.



## ఎల్లి గౌనును రీమోడలింగ్ చేయించుకున్న సమంత



స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్‌టాలెంటెడ్ బ్యూటీల్లో టాప్‌లో ఉంటుందీ చెన్నై సుందరి. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులుగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె చేసిన ఓ పనికి ఇప్పుడు అంతా ఆశ్చర్యపోతున్నారు. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమవుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌను గా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌను ధరించి స్టేజ్‌పై మెరిసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# క్రీడాధాత్రి

27-04-2024 శనివారం

## జింబాబ్వేపై థ్రిల్లింగ్ విక్టరీ

### చరిత్ర సృష్టించిన పసికూన



మహిళల పొట్టి ప్రపంచకప్ క్వాలిఫయర్ (2024)లో సంచలనం నమోదైంది. జింబాబ్వే పై పసికూన వనౌతు జట్టు థ్రిల్లింగ్ విజయం సాధించింది. అబుదాబీలోని షేక్ జయేద్ స్టేడియంలో 'గ్రూప్ బి' మ్యాచ్‌లో జింబాబ్వే ఆదినుంచి తడబడింది. టాస్ గెలిచిన భారీ స్కోర్ చేయాలనుకున్న ఆ జట్టును వనౌతు బౌలర్లు అద్భుతంగా కట్టడి చేశారు. 13.1 ఓవర్లలో 62 పరుగులకే 10 వికెట్లు కోల్పోయింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని 16.3 ఓవర్లో ఆడుతూ పాడుతూ ఛేదించింది. టాస్ గెలిచిన కెప్టెన్ మేరి అన్నే ముసొండా ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని అనుకుంది. కానీ వనౌతు బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేశారు. దాంతో ఆరు ఓవర్లకు జింబాబ్వే 4 వికెట్లు కోల్పోయింది. అయినా వనౌతు బౌలర్లు పట్టువిడవకపోవడంతో 13.1 ఓవర్‌కే కుప్పకూలింది. ఆ తర్వాత 63 పరుగుల ఛేదనలో వనౌతు బ్యాటర్ నసిమన నమౌక 21, అల్వినా చినా(10 నాటౌట్)లు అద్భుతంగా ఆడాదరు. దాంతో, 6 వికెట్లతో వనౌతు జట్టు సంచలన విజయం నమోదు చేసింది. తద్వారా వరల్డ్ కప్ క్వాలిపయర్స్‌లో ముందడుగేసింది.

## వరల్డ్ కప్ అంబాసిడర్‌గా యువరాజ్ సింగ్



### ఆ రోజులు గుర్తొచ్చాయట

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది జూన్‌లో జరుగబోయే పొట్టి ప్రపంచ కప 2024 )టోర్నీకి యూవీ అంబాసిడర్‌గా ఎంపికయ్యాడు. ఈ మోగా టోర్నీకి ముందు అమెరికాలో నిర్వహించే పలు ప్రమోషన్ ఈవెంట్లలో యువరాజ్ పాల్గొననున్నాడు. పొట్టి ప్రపంచకప్ ప్రచారకర్తగా ఎంపికవ్వడం పట్ల ఈ మాజీ క్రికెటర్ సంతోషం వ్యక్తం చేశాడు. టీ20 వరల్డ్ కప్‌లోనే తాను అద్భుతమైన జ్ఞాపకాలు పోగుచేసుకున్నానని యువీ తెలిపాడు. 'పొట్టి ప్రపంచ కప్‌తోనే నా క్రికెట్ జర్నీలో మర్చిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టడం అందులో ఒకటి. అందుకనే అంబాసిడర్‌గా కొత్త పాత్ర పోషించేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. క్రికెట్ ఆడేందుకు వెస్టిండీస్ నిజంగా ఒక గొప్ప ప్రదేశం. ఇక అమెరికాలోనూ క్రికెట్ విస్తరిస్తోంది. న్యూయార్క్‌లో జూన్ 9న జరిగే భారత్,





పాకిస్థాన్ మ్యాచ్ ప్రపంచంలోనే గొప్ప పోరాటం కానుంది. ప్రచార కర్తగా గొప్ప ఆటగాళ్లను కలుసుకోవడాన్ని గౌరవంగా భావిస్తున్నా' అని యవరాజ్ సింగ్ వెల్లడించాడు. అంబాసిడర్‌గా ఎంపికైకన యూవీ.. క్రికెట్ లెజెండ్ క్రిస్ గేల్, జమైకా చిరుతు ఉసేన్ బోల్ట్ లతో కలిసి పలు వేదికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాడు.

### ఫ్లింటాఫ్ రెచ్చగొట్టడంతో..

భారత జట్టు గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకడైన యువరాజ్.. ఐసీసీ తొలిసారిగా 2007లో నిర్వహించిన పొట్టి వరల్డ్ కప్ లో ఓ రేంజ్‌లో ఆడాడు. ఇక నాకౌట్ పోరుకు ముందు ఇంగ్లండ్‌పై అయితే తన వీరత్వం చూపించాడు. ఆండ్రూ ఫ్లింటాఫ్ రెచ్చగొట్టడంతో ఏకంగా ఆరు సిక్సర్ల రికార్డు నెలకొల్పాడు.
స్టువార్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో వరుసగా ఆరు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపిన ఈ లెఫ్ట్ హ్యాండర్ చరిత్ర సృష్టించాడు. ఆ తర్వాత 2011లో సొంతగడ్డపై జరిగిన వన్డే ప్రపంచ కప్‌లోనూ యూవీ అదరగొట్టాడు. బ్యాటుతో, బంతితో రాణించి టీమిండియాను ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. కొన్ని రోజులు క్యాన్సర్‌తో పోరాడిన యువీ 2019 జూన్ 10వ తేదీన ఆటకు వీడ్కోలు పలికాడు.

## కోహ్లి, హార్దిక్ వద్దు..

### టీ 20 వరల్డ్‌కప్‌కు భారత జట్టు ఇదే - మంజ్రేకర్







మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. జూన్ 2వ తేదీన మొదలుకానున్న ఈ మెగాటోర్నీకి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ల వరకు యూఎస్ఏలో, మిగిలిన మ్యాచ్‌లన్నీ కరేబియన్ దీవుల్లో జరగనున్నాయి. అయితే ప్రపంచకప్ ఆరంభం కాకముందే భారత అభిమానుల్లో వరల్డ్ కప్ హీట్ మొదలైంది.
ప్రపంచకప్ భారత జట్టుకు ఏ ఆటగాళ్లు ఎంపిక అవుతారనే ఉత్కంఠ అందరిలో మొదలైంది. దాదాపు పది మంది ఆటగాళ్లు ఖరారైనప్పటికీ మిగిలిన అయిదు స్థానాల కోసం ప్లేయర్ల మధ్య విపరీతమైన పోటీ పెరిగింది. మహా సమరంలో భారత్ తరపున బరిలోకి దిగే అవకాశం పొందాలని ఐపీఎల్‌లో యువ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. దీంతో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్టర్ల బృందం టీమిండియా ఎంపిక గురించి ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది.
మరోవైపు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింక ముందే మాజీ ఆటగాళ్లు తమ ప్రిడిక్షన్ టీమ్‌ను వెల్లడిస్తున్నారు. 15 మందితో కూడిన టీమిండియాను ఎంపిక చేస్తున్నారు. ఈ జాబితాలో తాజాగా ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ చేరాడు. అయితే అతను ఎంపిక చేసిన జట్టులో విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్య లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.
ఈ సీజన్‌లో వెలుగులోకి వచ్చిన కేకేఆర్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా, లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్ గన్ మయాంక్ యాదవ్‌కు మంజ్రేకర్ అవకాశం ఇచ్చాడు. అలాగే శుభ్‌మన్ గిల్‌కు మొండిచేయి చూపించి, బ్యాకప్ ఓపెనర్/ బ్యాకప్ వికెట్‌కీపర్‌గా సంజు శాంసన్, కేఎల్ రాహుల్‌లను ఎంపిక చేశాడు. కాగా, విధ్వంసకర బ్యాటర్లు శివమ్ దూబె, రింకూ సింగ్‌కు మంజ్రేకర్ సెలక్ట్ చేయకపోవడం గమనార్హం. ఈ వ్యాఖ్యాత ఎంపిక చేసిన జట్టులో ఆల్‌రౌండర్ల స్థానాల్లో రవీంద్ర జడేజా, కృనాల్ పాండ్య మాత్రమే ఉన్నారు.
మంజ్రేకర్ ఎంపిక చేసిన టీమిండియా:
రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అవేశ్ ఖాన్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, కృనాల్ పాండ్య.

## రోహిత్ వల్ల భారత్‌కే నష్టం..

### ఆ స్టార్‌కు కెప్టెన్సీ ఇవ్వాలి : కేకేఆర్ మాజీ



ఐపీఎల్-2024 సీజన్ ముగిసిన అనంతరం మహా సమరం మొదలుకానుంది. అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా టీ20 వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 2న మొదలుకానున్న ఈ మెగాటోర్నీ అదే నెల 29న ముగుస్తోంది. అయితే ఈ ప్రపంచకప్‌కు ఎంపికవ్వనున్న భారత జట్టుపై అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లలో ఉత్కంఠ మొదలైంది.
తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రపంచకప్ జట్టును కొందరు మాజీ క్రికెటర్లు ప్రకటిస్తున్నారు. వీరేంద్ర సెహ్వాగ్, సంజయ్ మంజ్రేకర్, ఇర్ఫాన్ పఠాన్ వంటి మాజీలు తమ ప్రిడిక్షన్ టీమ్‌ను వెల్లడించారు. అయితే కేకేఆర్ మాజీ టీమ్ డైరెక్టర్ జాయ్ భట్టాచార్జియా భారత జట్టు కూర్పు గురించి సంచలన వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్‌లో టీమిండియా కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మ తప్పుకోవడమే జట్టుకు మంచిదని పేర్కొన్నాడు.
ఫామ్‌లో లేని రోహిత్ జట్టు నుంచి తప్పుకుంటే ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లకు సువర్ణావకాశం మారుతుందని భట్టాచార్జియా అభిప్రాయపడ్డాడు. "టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మను ఎంపిక చేసే నిర్ణయం జట్టుకే మంచిది కాదు. ప్రస్తుత పరిస్థితుల్లో టీ20 ఫార్మాట్‌కు రోహిత్‌ను ఎంపిక చేయడం సరైన నిర్ణయం కాదు. హిట్‌మ్యాన్ అంటే నాకు చాలా గౌరవం ఉంది. అతను అద్భుతమైన క్రికెటర్"
"కానీ ప్రస్తుతం రోహిత్ శర్మ ఫామ్‌లో లేడు. మరోవైపు విరాట్ కోహ్లి, యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్ గొప్ప ఫామ్‌లో ఉన్నారు. వాళ్లు ప్రత్యర్థి జట్టులకు బలమైన పోటీదారులుగా ఉన్నారు. అయితే రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉంటే అతను తప్పక ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు. దీంతో ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు బ్యాటింగ్ ఆర్డర్ దిగువన రావాల్సి వస్తుంది"
"రోహిత్ శర్మ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలి. ఎందుకంటే బుమ్రా జట్టులో కీలక సభ్యుడు. రోహిత్ తన క్రికెట్ కెరీర్‌లో దాదాపు అన్నీ సాధించాడు. కానీ అతనికి వరల్డ్ కప్ సాధించాలని ఉంది. అతను 2007 టీ20 ప్రపంచకప్‌ను గెలిచాడు. ఇప్పుడు కెరీర్‌ను ఘనంగా ముగించాలనుకుంటున్నాడు. దాన్ని మేం మంచి ముగింపు పిలుస్తుంటాం. అది మంచి ఆలోచనే" అని భట్టాచార్జియా పేర్కొన్నాడు.

## రెండోసారి తండ్రైన కృనాల్ పాండ్యా



భారత జట్టు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా రెండోసారి తండ్రయ్యాడు. పాండ్యా భార్య పంఖురి శర్మ ఈమధ్యే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తమ రెండో సంతానానికి పాండ్యా దంపతులు 'వాయు' అని పేరు పెట్టారు. కృనాల్, పంఖురిలు తమ చంటిబిడ్డను ఎత్తుకున్న ఫొటోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు.
ఆ ఫొటోలు చూసిన వాళ్లంతా ఇద్దరికీ అభినందనలు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఏప్రిల్ 21వ తేదీని బాబు పుట్టాడని కృనాల్ తెలిపాడు. దాంతో, ఈ ఆల్‌రౌండర్‌కు క్రికెటర్లు శిఖర్ ధావన్, దినేశ్ కార్తిక్‌లు శుభాకాంక్షలు చెప్పారు.

### 2017లో పెండ్లి...

మోడల్ అయిన పంఖుర్, కృనాల్ చాన్నాళ్లు ప్రేమించుకున్నారు. ఇరుకుటుంబాల మద్దతులో వీళ్లిద్దరూ 2017లో పెండ్లి చేసుకున్నారు. ఈ జంటకు 2022లో కవిర్ అనే అబ్బాయి జన్మించాడు. ఇప్పుడు మరోసారి కృనాల్, పంఖుర్‌లు తల్లిదండ్రులయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 17వ సీజన్‌లో కృనాల్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడుతున్నాడు. 16వ సీజన్‌లో రెగ్యులర్ కెప్టెన్ కేఎల్ రాహుల్ గాయపడడంతో.. కృనాల్ సారథిగా జట్టును నడిపించాడు. అతడి కెప్టెన్సీలో లక్నో ప్లే ఆఫ్స్ చేరినా.. నాకౌట్ పోరులో ముంబై ఇండియన్స్ చేతిలో చిత్తుగా ఓడింది.


## మార్క్‌రమ్ మామ ఔట్..

### చెన్నైతో తలపడే సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు ఇదే!

ఐపీఎల్ 2024 సీజన్‌లో అనూహ్య పరాజయాన్ని ఎదుర్కొన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో రసవత్తరపోరుకు సిద్ధమైంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం చెపాక్ మైదానం వేదికగా జరగనున్న మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ అమీతుమీ తేల్చుకోనుంది.
సంచలన బ్యాటింగ్‌తో వరుస విజయాలతో జోరు కనబర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. సొంతగడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) చేతిలో ఖంగుతిన్నది. పేలవ బ్యాటింగ్ ఆ జట్టు ఓటమిని శాసించింది.
ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఎలాగైనా విజయం సాధించాలని కమిన్స్ సేన పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్ గెలిచి ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకోవాలని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్‌తో సొంతగడ్డపై ఖంగుతిన్న సీఎస్‌కే మళ్లీ విజయాల బాట పట్టాలనే పట్టుదలతో ఉంది. దాంతో ఈ మ్యాచ్ కూడా రసవత్తరంగా జరగనుంది.

### మార్క్‌రమ్ మామపై వేటు..

సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తుది జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న ఎయిడెన్ మార్క్‌రమ్‌పై వేటు వేసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన మార్క్‌రమ్.. 18, 42లి, 17, 50లి, 0, 32లి, 1, 7లతో 175 పరుగులే చేశాడు.
ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. ఈ క్రమంలోనే అతనిపై వేటు వేసి న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లేన్ ఫిలిప్స్‌ను తీసుకునే అవకాశం ఉంది. చెపాక్ పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉండటం.. గ్లేన్ ఫిలిప్స్ బౌలింగ్‌కు సరిగ్గా సరిపోనుండటంతో ఈ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జయదేవ్ ఉనాద్కత్ స్థానంలో



వాషింగ్టన్ సుందర్ కూడా తుది జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. ఈ రెండు మార్పులు మినహా మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. నటరాజన్, ట్రావిస్ హెడ్‌ల్లో ఒకరు తుది జట్టులో ఉంటే మరొకరు ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడనున్నారు.

### ఆరెంజ్ ఆర్మీదే గెలుపు..

ఈ సీజన్ ఫస్టాఫ్‌లో ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.





## అడుగడుగునా కేసిఆర్‌కు జన నీరాజనం.

# జనం...జనం... ప్రభంజనం






**కేసిఆర్ రోడ్ షోలకు వస్తున్న జనాన్ని చూసి కాంగ్రెస్, బిజేపి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయంటున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావు తో పంచుకున్న పార్లమెంటు ఎన్నికల విశేషాలు ఆయన మాటల్లోనే...**




- ఎండల్లో కూడా ఏమి జనం..
- కేసిఆర్‌ను చూడడానికి ఎగబడుతున్న జనం.
- కేసిఆర్ చెప్పేది వినడానికి ఎదురుచూస్తున్న జనం.
- పదేళ్ళ పాటు కేసిఆర్ పాలనలో చల్లగా వున్న జనం.
- పదేళ్ళు కాలు మీద కాలేసుకొని బతికిన జనం.
- కరంటు కోతలు లేవు.-సాగు నీటికి విరామం లేదు.
- మంచి నీటి కటకట లేదు.-కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది.
- అందుకే తెలంగాణ కేసిఆర్‌ను కలవరిస్తోంది.
- కేసిఆర్ మాటలు విని పులకరిస్తోంది.
- మళ్ళీ మా కేసిఆర్‌ను గెలిపించుకుంటామని అంటోంది.

## అందుకే కేసిఆర్ రోడ్ షోలకు ప్రజలు బ్రహ్మరథం పడుతోంది.



**హైదరాబాద్,నేటిధాత్రి:** ఉద్యమ కాలాన్ని మించిన తెలంగాణ అభిమానం జనం కేసిఆర్‌కు అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కేసిఆర్ నిర్వహిస్తున్న రోడ్ షోలకు ఇసకేస్తే రానంత జనం హాజరౌతున్నారు. స్వచ్ఛందంగా ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తున్నారు. ఎండలను కూడా ప్రజలు లెక్క చేయడం లేదు. తమ కోసం వస్తున్న తమ అభిమాన నాయకుడి కోసం ఎంత సేపైనా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ప్రధాత, విధాతను చూసేందుకు జనం ఎగబడుతున్నారు. ఆయన చెప్పేది వినేందుకు వస్తున్నారు. ఆయనను చూస్తే చాలు అన్నట్లు బారులు తీరుతున్నారు. ఇది ప్రజల్లో కేసిఆర్‌కు వున్న క్రేజ్ అన్నది మరోసారి రుజువౌతోంది. అసలు ఇంత ఎండల్లో అంత జనమేమిటన్నది మేమే ఆశ్యర్యపోతున్నాం. అంటే ప్రజలు తమ కష్టాలు తెలిసిన నాయకుడు వస్తున్నాడు. మమ్మల్ని ఆదుకునేందుకు వస్తున్నాడు. మాకు అండగా నిలిచేందుకు వస్తున్నాడు. అన్న ఆలోచన ప్రజల్లో వుంది. అందుకే ఈ పార్లమెంటు ఎన్నికల్లో కేసిఆర్‌ను చూసి, ఆయనకు మద్దతుగా నిలిచేందుకు ప్రజలు ఎక్కడిక్కడ చీమల దండుగా వస్తున్నారు. రోడ్ షోలు జన సంద్రాలన తలపించేలా చేస్తున్నారు. కేసిఆర్ మాట్లాడుతుంటే జేజేలు పలుకుతున్నారు. మా సిఎం. మా సిఎం. అంటూ జేజేలు పలుకుతున్నారు. కేసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తున్నారు. కేసిఆర్‌ను చూసి పులకించి పోతున్నారు. తమను ఆదుకునే నాయకుడిని మళ్లీ కొంత కాలం తర్వాత ప్రత్యక్షంగా చూడడంతో పార్టీ శ్రేణులు కూడా పూనకాలొచ్చినంతగా సంతోషపడుతున్నారు. కేసిఆర్ రోడ్ షోలకు వస్తున్న క్రేజ్ అంత ఇంతా కాదు. బలమైన ప్రతిపక్షం అంటే ఇలా వుంటతుందని కూడా నిరూపించేలా ప్రజలు కేసిఆర్‌కు మద్దతుగా వస్తున్నారు. ఇదిలా వుంటే కేసిఆర్ రోడ్ షోలను చూసి, కాంగ్రెస్, బిజేపిల గుండెల్లో రైళ్లు పరుగెడతున్నాయి. ఇక పార్లమెంటు ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు ఆశలు వదిలేసుకోవాల్సిందే. వాటి అడ్రస్ ఇక గల్లంతే. ప్రజల్లో కాంగ్రెస్ మీద తీవ్రమైన కోపం వుంది. బిజేపి అంటేనే మండిపడుతున్నారు. కేంద్రంలో పదేళ్లు అదికారంలోవుండి బిజేపి తెలంగాణకు తీరని అన్యాయంచేసింది. నాలుగు నెలలకే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతోంది. అందుకే ప్రజలు కేసిఆర్ నాయకత్వం కోసం చూస్తున్నారు. కేసిఆర్ రోడ్ షోలను చూస్తున్న కాంగ్రెస్, బిజేపిలు నిన్నటి దాకా ఒక లెక్క..ఇకపై ఒక లెక్క అని రోజులు లెక్కపెట్టుకోవాల్సి వస్తోందంటే అతిశయోక్తి కాదు. రాష్ట్ర రాజకీయాలు కేసిఆర్ రంగ ప్రవేశంతో మలుపు తిరుగుతున్నాయి. ప్రజలు కేసిఆర్‌కు బ్రహ్మ రధం పడుతున్న తీరును చూస్తే బిఆర్ఎస్ మెజార్టీ సీట్లను గెలుకుంటుందని చెప్పడంలో సందేహం లేదంటున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నేటి ధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావుతో పంచుకున్న పార్లమెంటు ఎన్నికల ప్రచార విశేషాలు...ప్రజల స్పందనలపై ఆసక్తికర వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే...

### ఎండల్లో ఏమి జనం..ఏమి జనం. నిజంగా అందనం ఆశ్చర్యపోతున్నాం.

అంతంత ఎండల్లో ప్రచారాలంటే నాయకులకు ఎంతైనా కొంత ఇబ్బందులే.. ప్రచారాలకు హాజరయ్యే ప్రజలను చూసి నాయకులు బాధలు మర్చిపోతారు. మరింత ఉత్సాహంగా ప్రచారంలో పాలు పంచుకుంటారు. ఇప్పుడు అదే జరుగుతోంది. ఒక్కసారిగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల సినారియో మారిపోయింది. కేసిఆర్ రంగ ప్రవేశంతో బిఆర్ఎస్ ఊపు ఎలా వుంటుందో కాంగ్రెస్, బిజేపిలు చూస్తున్నారు. కేసిఆర్ రోడ్ షోలకు వస్తున్న స్పందన చూసి కాంగ్రెస్, బిజేపిల్లో వణుకు మొదలైంది. ఎందుకంటే కేసిఆర్ తన పాలనలో తెలంగాణలో అరవై ఏళ్ల గోసను లేకుండా చేశాడు. ప్రజలు కోరుకున్న తెలంగాణను ఆవిష్కరించాడు. అరవై ఏళ్లుగా ప్రజలు పడుతున్న బాధలను నుంచి విముక్తి చేశాడు. ప్రజలు కోరుకున్న తెలంగాణ తెచ్చేందుకు 14 సంవత్సరాల పాటు సుధీర్ఘమైన పోరాటం చేశాడు. తెలంగాణ సాదించాడు. తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ సాధించిన కేసిఆర్ కంటే ప్రజల మీద ఎవరికీ మమకారం ఎక్కువగా వుండదు. ఆ విషయం ప్రజలకు కూడ తెలుసు. కాకపోతే గత ఎన్నికల్లో ప్రజలు కొంత మోస పోయారు. కాంగ్రెస్ చేసిన అసత్య ప్రచారాలను ఆనాడు సమర్ధవంతంగా మేం తిప్పికొట్టలేకపోయాం...అందుకే కొంత గత శాసన సభ ఎన్నికల్లో వెనుకబడిపోయాం. అంతే తప్ప మా పార్టీ ఓడిపోలేదు. కేవలం 1.8శాతం ఓట్ల తేడాతో కాంగ్రెస్ గెలించింది. బిఆర్ఎస్ ఓడిపోయింది. నిజానికి అది ఓటమే కాదు. కాని గెలిచిన కాంగ్రెస్ మళ్లీ తన పాత వాసనలు వదులుకోలేదు. ఆ పార్టీ పాలనా విధానంలో మార్పు రాలేదు.

### అదే మోసం...అదే వంచన..నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్‌ను మించిన పార్టీ లేదు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలలో దాగి వున్నవి మొత్తం 13 హామీలు. వాటిలో కేవలం రెండు మాత్రమే అమలు చేస్తూ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామంటున్నారు. ప్రజలు ఇంకా మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజలు దేనినైనా భరిస్తారు. కాని నయ వంచనను మాత్రం ఎప్పుడూ క్షమించరు. అదే ఇప్పుడు కాంగ్రెస్‌కు శాపంగా మారబోతోంది. రైతు బంధు పూర్తి చేయలేదు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం లేదు. యువతులకు స్కూటీలు లేవు. ప్రతి మహిళకు రూ.2500 లేవు. అసలు పించన్లే సరిగ్గా అందడంలేదు. నెలకు రూ.4వేలు అన్న హామీకి దిక్కేలేదు. ఇలా చెప్పుకుంటూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు గాలికి వదిలేశారు. గెలిచిన వెంటనే రుణ మాఫీ అన్నారు. తర్వాత వందల రోజులు గడువు కావాలన్నారు. ఇప్పుడు మళ్లీ ఆగష్టు 15 అంటున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు విసిసిరిన సవాళు ను స్వీకరించలేక జారుకున్నారు. అంటే రైతు రుణ మాఫీ చేయలేమని చేతులెత్తేసినేట్లే...కాంగ్రెస్‌పార్టీ రైతులను నట్టెట ముంచినట్లే...అందుకే ప్రజలు మరోసారి నమ్మడానికి సిద్దంగా లేరు. వారికి ఓట్లేసేందుకు ముందుకు రాదు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను తిట్టిన టిట్టు తిట్టకుండా తిడుతున్నారు. ఓట్ల ప్రచారం కోసం వెళ్తున్నవారిని అడుగడుగునా ప్రజలు నిలదీస్తున్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తెలంగాణలో చెరువులు ఎండిపోతున్నాయి. పంటలు కొన్ని లక్షల ఎకరాల్లో ఎండిపోయాయి. పండిన ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కులేదు. వడ్లకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్న దాఖలాలు లేవు.

### కాంగ్రెస్ పాలనలో అన్నీ వైఫల్యాలే...కరంటు కోతలు. మంచి నీటి కటకటలు...ఒక్కటి కాదు.

.తెలంగాణ మొత్తం సమస్యలే...అందుకే ప్రజలు కేసిఆర్ కావాలని కోరుకుంటున్నారు. కాంగ్రెస్‌ను నమ్మి కష్టాలుకొని తెచ్చుకున్నట్లైందని మధన పడుతున్నారు. పదేళ్ల పాటు చుక్క నీటి కోసం గోస పడింది లేదు. మంచి నీటి కోసం కులాయి దగ్గరకు వెళ్లింది. బోర్ల వాడకం కూడా ఏనాడో తగ్గిపోయింది. ప్రతి ఇంటికి మిషన్ భగీరధ నీళ్లు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా హైదరాబాద్‌లో నిరంతరం నీటిని సరఫరా చేసిన ఘనత కేసిఆర్‌ది. ఒకప్పుడు వారానికి ఒక రోజు మంచినీళ్లు వచ్చేవి. ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా నిత్యం వచ్చేలా చేసిన పాలకుడు కేసిఆర్. మళ్లీ ఇప్పుడు మూడు రోజులకోసారి నీళ్లు వస్తున్నాయంటే ఇంతకన్నా దౌర్భాగ్యమేమైనా వుంటుంది. పదేళ్ల పాటు ఏ ఒక్కనాడు వాటర్ ట్యాంకర్ల అవసరం హైదరాబాద్ ప్రజలకు రాలేదు. కరంటు కోసం జనరేటర్ల అవసరం పడలేదు. ఇప్పుడు మళ్లీ వాటి అవసరం వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేత గాని తనం వల్ల ప్రజలు మళ్లీ గోస పడుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది. నిండు కుండగలాగా, నీళ్ల గంగాళం లాగా వున్న తెలంగాణ భూగర్భాన్ని కూడా ఎండబెట్టిన దిక్కుమాలిన పాలన కాంగ్రెస్ పార్టీది. గత ఐదు నెలల క్రితం కూడా విస్తారంగా వున్న భూగర్భ జలాలు, అడుగంటుతున్నాయి. బావులు ఎండిపోతున్నాయి. బోర్లు పాడౌతున్నాయి. నదుల నీళ్లన్నీ సముద్రం పాలు చేసి, బిఆర్ఎస్‌ను అబాసు పాలు చేయాలని కుట్రచేశారు. ప్రజలకు నరకం చూపుతున్నారు. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్దంగా వున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్ స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999